సంపుటి : 1 మార్చి 2010 సంచిక : 7 Price-20/-

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## మణిపూర్ రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నగరంలో మన అద్భుతఘడియ శుభసందేశ స్వస్థత మహాసభలు



డా|| శాంతవర్ధన్‌గారి దైవసందేశాలు



డా|| జేకి ద్వారా మహాఉజ్జీవకరమైన సంగీతం



పరలోకగానం






గజగజ వణికించే చలిలో చిన్న బిడ్డలు సైతం హర్షించి గంతులు వేస్తున్నారు






సభలకు హాజరైన విస్తారమైన జనసమూహం



## బాప్టిస్ట్ చర్చిలో జరిగిన ఉదయకాల సభలు



## అద్భుత స్వస్థతలు

### భయంకరమైన చర్మరోగముతో ఏడ్చుకుంటూ వచ్చిన స్త్రీ దైవజనుడు ప్రార్థించగా తక్షణ స్వస్థనొందింది






### సరిగా నడవలేని స్థితిలో వచ్చిన వయో వృద్ధుడు స్వస్థపడి నాట్యం చేశాడు

## అద్భుతమైన స్వస్థతలు
















# అద్భుతఘడియ

Volume-5, Mar 2010

Chief adviser





అడ్రస్ :

**అద్భుతఘడియ**

**మాస పత్రిక**

**పోస్టుబాక్స్ -306**

**హెనా మేన్షన్స్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా


సంవత్సర చందా రూ. 200/-లు.
విడిప్రతి రూ. 20/-లు



## సంపాదకీయ శుభసందేశం

**ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామములో మీకు శుభములు.**

మా తండ్రిగారైన శాంతవర్ధన్‌గారు, వారి రెండు కిడ్నీలు fail అయి డాక్టర్లు యిక మేము ఏమి చేయలేమని నిస్సహాయతతో చేతులెత్తేసిన పరిస్థితులలో ప్రస్తుతం హైద్రాబాద్‌లోని ఒక corporate ఆస్పత్రిలో చికిత్సపొందుచున్నారు. ఆయన జీవితంలో అనేకసార్లు దేవుడాయనను మరణం నుండి తప్పించాడు. మరణము తప్పించుట యెహోవా వశము (కీర్తన 68:20). ఈ సమయంలో సైతం ప్రభువునందలి మా విశ్వాసాన్ని మేము కోల్పోకుండ నిరీక్షణ గలవారమై యున్నాము. ఇటువంటి పరిస్థితుల్లోనే మనం ప్రభుని వైపు చూడాలి. ఆయనకు అసాధ్యమైన దేదికూడ లేదు. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా supernatural క్రియలు చేయడానికి ఆయనకే సాధ్యం. లేకుంటే వృద్ధురాలైన శారా ఏ రీతిగా ప్రసవించగలిగేది? యోనా చేపకడుపులో ఏ రీతిగా సజీవునిగా వుండగలిగేవాడు కాబట్టి మా పాఠకులందరిని మేమర్థించేదేంటంటే దేవుడు శాంతవర్ధన్‌గారిని ముట్టి స్వస్థపరచి మరొక పర్యాయం ఆయన సేవ చేయడానికి కృప దయచేయునట్లుగా ప్రార్థించండి. మీ ఇంట్లో వున్న చిన్న బిడ్డలతో సైతం ప్రార్థనలు చేయించండి. అనుదినం ప్రార్థించండి. పేతురు చెరసాలలో వుండగా సంఘం మోకాళ్లపై వున్నది. వారు తమ మోకాళ్ల ప్రార్థనల ద్వారా తమను ఆత్మీయంగా నడుపుతున్న కాపరిని రక్షించుకోగలిగారు. ఇతరుల కొరకు విజ్ఞాపన చేసే విజ్ఞాపన వీరులకెప్పుడు దేవుడు double blessing దయచేస్తాడు. ప్రభువా! నీ దాసుడు శాంతవర్ధన్‌గారిని మీరు, మీ గాయపడిన హస్తముతో ముట్టి స్వస్థపరచండి. ఆ రీతిగా మీరు చేసినందుకు మీకే వందనాలని స్తుతి ప్రార్థనలు చేయండి. అలా ప్రార్థించాలని మిమ్ములను వేడుకొంటున్నాం. మీ ప్రార్థనలను బట్టి మీకు మెండైన వందనాలు.

ఇట్లు - మీ ఎడిటర్ , షాలి

**అత్యవసర ప్రార్థనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886**

**మీ జీవితానికి అవసరమైన అద్భుతం జరిగితీరాలంటే కనీసం 7 సార్లైనా క్రింది కూడికలకు క్రమంగా వచ్చి దైవాశీస్సులు పొందండి**

**GUNTUR** **స్థలం : గుంటూరు కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో**

**సమయం : ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు**

**ప్రతినెల 2వ శనివారం రాత్రంతా సంపూర్ణ రాత్రి ప్రార్థనారాధన**

**రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ఏప్రియల్ 10 (మళ్లీ మే 8 రాత్రి)**

ఏ భేదమును లేక అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానం

**VIJAYAWADA** **ఏప్రియల్ 17 (మళ్లీ మే 15 రాత్రి)**

## అద్భుతఘడియ మహిమాన్విత మహాసభ

**స్థలం : విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో (హోటల్ ఐలాపురి వెనుక)**

**సమయం : ప్రతినెల మూడవ శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు**

**వివరాలకు ; డా॥ జేకె 9849819094, 9848113886**

**ముఖ్య గమనిక** పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,
కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.

ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10145262311**

గుంటూరు S.B.I. నగరంపాలెం బ్రాంచి నంబర్ **4104** అకౌంట్ హోల్డర్ **M.S. శాంతవర్ధన్**

## *Congratulations!* **Wedding Bells**

**1**. Gopinadh with Bindu at Rajahmundry.    2. Ratnakishore with Sandhyarani at Guntur.

## ప్రభువునందు మృతులు ధన్యులు

**1.** శ్రీ కోనేరు రంగారావుగారు, మాజీ ఉపముఖ్యమంత్రి, విజయవాడ **2.** శ్రీమతి చెన్నమ్మ, గుంటూరు **3.** శ్రీమతి లతమ్మ రాజారావ్, గుంటూరు. **4.** శ్రీ సులోచన జాన్, జహీరాబాద్ **5.** శ్రీ జి. సురేష్ కుమార్, గుంటూరు **6.** శ్రీమతి వై. సుశీలమ్మ, గుంటూరు. **గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. - ఎడిటర్.**

## 2010 ఫిబ్రవరి – బైబిల్ క్విజ్ సమాధానాలు

(1) యోబు 15:30 (2) రోమా 16:12 (3) విలాప 2 :12 (4) కీర్తన 68:34 (5) సామె 31:10 (6) 2 కొరింథి 11:2 (7) మత్తయి 15:34 (8) అపొ.కార్య. 28:8 (9) I సమూ 30:6 (10) I తిమోతి 6:20

**విజేతలు :** విజేతలు ఎవరూ లేరు

## 2010 మార్చి – బైబిల్ క్విజ్ ప్రశ్నలు

**(1)** తుమ్మకర్రకు ఖ్యాతి వచ్చింది, దైవమే ఆ కర్రను మెచ్చింది ఎందుకు? **(2)** చిన్నపిల్లలతో ముచ్చటించిన పెద్ద మనిషి ఎవరు? **(3)** ఆకలిగొన్న సింహాలకు ఆహుతి కాని ఆయన ఎవరు ? **(4)** గురువును మించిన శిష్యుడు ఎవరు? **(5)** ప్రభువైన యేసు కున్నది ప్రాణంగల పర్సు, ఏమిటది? **(6)** పాదులేదు, వేరులేదు, పువ్వులు పూసె కాయలు కాసే ఏమిటది? **(7)** వింతైన మొక్కుబడిని నెరవేర్చినదెవరు? **(8)** ఇరువదినాల్గు వ్రేళ్ళు గల్గిన వాడెవడు? **(9)** వేటగాని లోకోక్తికి మేటిసాటియైన వ్యక్తి ఎవరు? **(10)** అడవిలేడి యంతవడిగా పరుగిడు వాడు ఎవరు?

మీ సమాధాన పత్రాలు ఏప్రియల్ 3 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు–522 004. ఇండియా.

## వధువు కావలెను

1. ఇంటర్ చదివి ఆర్మీ–టెలిఫోన్ ఎక్సెంజ్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ నెలకు 15,000/–లు జీతం కలిగిన యువకునికి, రక్షింపబడి విశ్వాసియైన కుల ప్రమేయం లేనటువంటి యువతి కావలెను. (BHA-ING)
2. ఒక చక్కని మిషనరీ సంస్థకు చెంది ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజిలో B.Tech, M.S. (ఆస్ట్రేలియా) చేసి U.S. లో ఉద్యోగం చేస్తున్న 29 సం॥ల (ఎత్తు 5"6" ) యువకునికి మంచి విశ్వాసియైన వధువు కావలెను. (SARI)
3. ఆస్ట్రేలియాలో Computers Systems లో M.S. సాధించి (Hyderabad లో B.Tech ) ఉద్యోగిగా వున్న 28 సం॥ల క్రైస్తవ యువకునికి ( B.C.D. ) (ఎత్తు 5"5" ) B.C.(D) కి చెందిన మెడికల్ డాక్టరైన ఇంజనీరైన వధువు కావలెను. (MOOD-HYD).

## వరుడు కావలెను

1. 10 వ తరగతి చదివిన విశ్వాసియైన క్రైస్తవ యువతికి విశ్వాసియైన వరుడు కావలెను. (ARU-NAN).
2. 36 సం॥ల క్రైస్తవ (B.C.C.) యువతి – తెల్లని మేనిఛాయ M.S.C. (మైక్రో బయాలజి) నెలజీతం 17 వేల రూ॥లు (ఎత్తు 5"3" ) (PRA-GUDI).
3. 31 సం॥ల B.Tech (Computers) (B.C.C.) క్రైస్తవ యువతికి వరుడు కావలెను. బెంగ్లూర్‌లో Software Engineer ఉద్యోగం. నెలజీతం 75 వేల రూ॥లు (NAKSHATHRA-GUDI).
4. దేవుని యందలి భయభక్తులు కలిగి ఉన్నత విద్యావంతుల కుటుంబమునకు చెంది అమెరికాలో Software ఉద్యోగం చేయుచున్న విశ్వాసియైన, వధువుకు దేవుని వాక్యమును గౌరవయించే విశ్వాసియైన IT, Medical లేక Civil Service లో స్థిరపడిన వరుడు కావలెను (HDPB-NJ).
5. ఇంటర్ చదివిన వైశ్య కులానికి చెందిన వధువుకు అదే కులానికి చెందిన విశ్వాసియైన వరుడు కావలెను (VYS-BLR).

## ప్రార్థనా విన్నపం

ప్రస్తుతం నేను రెండు కిడ్నీలు ఫెయిలై తీవ్రమైన స్థితిలో డాక్టర్లిక ఏ నిరీక్షణ యివ్వని స్థితిలో హాస్పిటల్‌లో వున్నాను. అయితే ప్రభువు నమ్మదగిన దేవుడని నేను నమ్ముతున్నాను. మరణము తప్పించుట యెహోవా వశము (కీర్తన 68:20) ఆయనకు అసాధ్యమైనదేదికూడా లేదు. ఇంతకుముందు రెండుసార్లు ప్రభువునన్ను మరణం నుండి తప్పించి లేపాడు. మూడవసారి కూడా ప్రభువు నన్ను అదే రీతిగా తప్పించాడు. దేవుడు సంపూర్ణ స్వస్థత, దీర్ఘాయుష్షు అనుగ్రహించునట్లు ప్రార్థించండి. దేవుని నామమునకు స్తుతి కలుగును గాక!



# యేసుప్రభువు సిలువలో పలికిన 7 మాటలు



యేసుప్రభువు సిలువలో పలికిన 7 మాటలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. ఆ 7 మాటలు ఆయనకు దేవునితో గల నిరంతరాయ సాన్నిహిత్య సంబంధాన్ని సూచిస్తున్నాయ్. ఆ 7 మాటల్లో అత్యధిక పలుకులు తండ్రిని ఉద్దేశించి పలికిన పలుకులే.

## ప్రేమ - క్షమ

**1. "తండ్రీ! వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము"** (లూకా 23:34).

యేసుప్రభువు రూపం గుర్తు పట్టలేనంతగా మారిపోయింది. తల మీది ముండ్ల మకుటం, చేసిన గాయాలను బట్టి కారిన రక్తధారలు ముఖమంతా అలుముకొని చారికలుగా రూపొందాయ్. కాళ్ళు చేతులలో నుండిన కారిన రక్తధారలు సిలువలో గడ్డకట్టి పాపభువి మీద పొర్లిపారాయ్. హింసిస్తున్న రాణువవారు శరీరానికే కాక హృదయాన్ని తూట్లు పొడిచారు. వారితోపాటు జరుగుతున్నదంతా వీక్షిస్తున్న ప్రజలు తలూపుతూ ప్రభుని పరిహసిస్తున్నారు. ప్రధాన యాజకులు, పరిసయ్యులు వికటాట్టహాసం చేస్తున్నారు. కనిపించని సాతాను శక్తులు చిందులేస్తున్నాయ్. ఆ సమయంలో ప్రభుని నోటి నుండి ఎటువంటి పరుషమైన పలుకు వెలువడ్తుందో, లేక ఎటువంటి బాధ వీచిక పలుకు వెలువడ్తుందోనని కనిపెడ్తున్న ప్రజలు ఆయన మెల్లని చల్లని స్వరం నుండి వెలువడిన దయనీయమైన ప్రేమ పూర్వక వాక్కు విని అప్రతిభులైపోయారు.

**"తండ్రీ! వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించమని"** (లూకా 23:34) ప్రభువు మనసారా పలికాడు. అదొక ప్రార్థన, అభ్యర్థన, విజ్ఞాపన ప్రార్థన! హృదయాంతరాళం నుండి బయల్పడిన వేడ్కో.

నేరస్తులైన తన పిల్లలను క్షమించమని కోరుతున్న ఒక కన్నతల్లి అభ్యర్థన వలె వుందా ప్రార్థన. హంతకులైన తన బిడ్డలకు క్షమాభిక్ష పెట్టమని రాజును కోరుతున్న ఒక సామాన్యుడైన తండ్రి ఎంతో ఆవేదనతో చేస్తున్న విజ్ఞప్తి వలె వుంది ప్రభుని విజ్ఞాపన. హల్లెలూయా!

అన్నిటికంటే ప్రేమ ముఖ్యమైంది. అన్నిట్లోకి నిజమైన ప్రేమ ఎన్నటెన్నటికి మారదు. ప్రభుని ప్రేమ శాశ్వితమైంది. ఆయన పొందుచున్న చిత్రహింసలు, హింసకుల పట్ల ద్వేషానికి బదులు ప్రేమను, కక్షకు బదులు కార్పణ్యాన్ని, ప్రతీకారానికి బదులు క్షమనే ఆవిర్భవింపజేశాయ్.

అదే ప్రభుని స్వచ్ఛమైన, నిత్యమైన ధారళమైన ప్రేమంటే! ప్రియపాఠకా! అట్టి ప్రభుని కృంగిన నీవు అటువంటి మహత్తరమైన ప్రేమ జ్వాలనునీ హృదిలో కలిగివున్నావా? నీ శత్రువులను క్షమింపకలుగుతున్నావా? నిన్ను హింసిస్తున్న భర్తపై ఏ కసి కోపం లేని హృదితో ప్రేమించ కలుగుతున్నావా? నిన్ను పట్టించుకోని తల్లిదండ్రులను, నిన్ను అవమానానికి గురిచేస్తున్న నీ పిల్లలను క్షమింపకలుగుతున్నావా?

"మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు" (మత్తయి 6:14-15).

యేసు ప్రభువు చేసినట్లే నీవు కూడా నీ శత్రువులను, భాదపెట్టే వారిని క్షమించమని పరలోక తండ్రిని అనుదినం నీవు వేడుకుంటున్నావా?

లేనట్లైతే శారీరకంగా, మానసికంగా నిన్ను చిత్రవధచేస్తున్న వారిని క్షమింపగలిగే మనసు నిమ్మని తండ్రిని వేడుకో! అప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రత్యేక ప్రేమ నీలో కుమ్మరించబడుతుంది (రోమా 5:5). పరలోక తండ్రి నుండి అనేక సార్లు ఉచితంగా ప్రేమ పూర్వక క్షమాపణను అందుకున్న నీవు యితరులను కూడా క్షమించడానికి బద్ధునినైయున్నావు సుమా! మాట వరుసకు క్షమించడంకాదు మనసారా క్షమించాలి(రోమా 5:5).

## ప్రేమ - విశ్వాస నిరీక్షణలు

**2. "అందుకాయన వానితో - నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను"** లూకా 23:43.

ఆయనతోపాటు సిలువ వేయబడిన ఇద్దరు దొంగలు కూడా మొదట్లో ఆయన్ను దూషించారు. ఆయనను విశ్వసించలేదు. అయితే ప్రభువు సిలువలో పలికిన ఆ మొదటి క్షమాపణా పలుకు ఒక దొంగ గుండెను తుపాకి గుండువలె తొలుచుకొని పోయింది. 'ఇదేంటి' ఆయన ఎవర్తో మాట్లాడుతున్నాడు? తండ్రీ! అని పిలుస్తున్నాడు. ఆయనకు తండ్రెక్కడున్నాడు. 'ఒహో! పరలోక తండ్రే ఆయనకు నిజమైన తండ్రి. ఆయన రాజ్యం పరలోకరాజ్యమే. తాను పొందుచున్న హింసలకు ప్రతిగా ఒక్క పరుషమైన మాట కూడా పలకడం లేదు. పైగా ఆయన ప్రార్థనలో తన సిలువకు కారకులైన యూదులు, రోమ సైనికులు తదితరులు పాపాన్ని మూటగట్టుకొని పతనమై పోకుండా క్షమించబడి కాపాడబడాలనే తాపత్రయమే ఆయన మాటల్లో కనిపిస్తోంది!

అయితే ఈయనే నిజమైన లోక రక్షకుడు! ఈయనే లోకానికి రావలసిన మెస్సీయా. ఈయన మట్టిలో కలిసి ధూళి వలే మారబోవడం లేదు. పాతాళాన్ని గెలిచి పరలోకానికెక్కిపోయి తనను నమ్మిన వారిని తీసికెళ్ళడానికి తన రాజ్యంతో తిరిగి వస్తాడన్నమాట.... యిలా ఒక దొంగ హృదయంలో ఆలోచనా తరంగాలు ఉవ్వెత్తుగా లేచిపడ్డాయ్. ప్రభుని తొలిపలుకు విని అతని హృదిలో పశ్చాత్తాపం ప్రారంభమైంది. ఆయనలో విశ్వాసముంచడం ప్రారంభించడం. ఎవ్వరూ ఆయన పక్షాన నిలబడలేని భయంకరమైన అంథకార

ఘడియలో ప్రభుని పక్షాన Defence Lawyer గా నిలిచాడు. సహ అనుచర దొంగను గద్దించాడు. యేసునిలో ఏ దోషము లేదని ఎలుగెత్తి ప్రకటించాడు. తన నిత్యరాజ్యంలో వచ్చేటప్పుడు తనను గుర్తుంచుకొమ్మని తగ్గింపుతో ప్రాధేయపడ్డాడు. హల్లెలూయా!

అతనిలో ప్రభుని పట్ల ప్రేమ అంకురించింది. క్రీస్తునందు ప్రగాఢమైన విశ్వాసమతనిలో పెల్లుబికింది. వెంటనే ప్రభువతనికి తన అభయముద్రనిచ్చాడు. నేడే నీవు నాతో కూడా పరదైసులో వుంటావనే వాగ్ధానమిచ్చాడు.

ప్రియపాఠకా! వినుట (దేవుని గూర్చిన, దేవుని వాక్కు) నీలో విశ్వాసాన్ని కలిగిస్తుంది. విపత్కర పరిస్థితుల్లో సైతం చలించని, మారని నీ విశ్వాసం, నీ సహనం, నీ ప్రేమ స్వభావం యితరుల్లో ప్రచండమైన మార్పును కలుగజేస్తుంది. ప్రభుని ప్రేమ ఒక దొంగ హృదయంలో ఆలోచనను రేకెత్తించి అతనిలో విశ్వాసాన్ని పుట్టించింది. అందునుబట్టి అతడు ప్రభువును ప్రేమించి ప్రభువు పక్షాన వాదించడం ప్రారంభించాడు. ప్రభుని పశ్చాత్తాపంతో శరణువేడాడు. ప్రభుని అభయ వాగ్ధానంతో అతనిలో నిరీక్షణ అంకురించింది. హల్లెలూయా!

వీపంతా లాఠీ దెబ్బలతో పగిలిపోయి రక్తధారలు కారుతున్నా, బొండలో కాళ్ళు బిగించబడినా, పౌలు, సీలల నోళ్ళు పరుషమైన మాటలను, శాపవచనాలను, సణుగులను గొణుగులను వినిపించడంలేదు. కానీ వారి నోట నుండి స్తుతి మాటలు, ప్రార్ధనా పలుకులే వినబడ్తున్నాయ్. వారు ఏడ్చి రోదించాల్సిన సమయంలో ప్రభువు నందు ఆనందిస్తూ స్తుతి గానాలు పాడ్తున్నారు. దేవునిపై సణిగి, గొణిగి శత్రువులపై శాపనార్ధాలు పలకాల్సిన సమయంలో తోటి ఖైదీలకు మధురమైన ప్రభుని స్తుతి గానాలు వినిపిస్తున్నారు.

అందుకే వారి పరిస్థితులు కింద మీదైపోయాయ్. భూమి కంపించింది. వారి సంకెళ్ళు వూడిపడ్డాయ్. వారివే కాదు ఆ జైలులో వున్న అందరి బంధకాలు వూడిపడ్డాయ్. స్వేచ్ఛ దొరికినా ఖైదీలు పారిపోలేదు. ఎందుకంటే వారి స్వభావమే మారిపోయింది. జైలర్ కుటుంబ సమేతంగా రక్షింపబడెను ప్రియప్రేక్షకా! కష్ట సమయాల్లో నీ ప్రవర్తనెలాగుంది? శ్రమల్లో దేవుని స్తుతిస్తున్నావా? నీవు కష్ట సమయంలో సైతం దేవుని స్తుతిస్తూ ఆయనకు సాక్షిగా నిలిచినట్లైతే దేవుని శక్తి ప్రభవించి నీ శ్రమలు విడిపోవడమే కాక యితరుల బంధకాలు కూడా విడిపోతాయి. నీవు ప్రభుని ప్రేమించడాన్ని బట్టే ఆయన్ను విశ్వసిస్తావ్. ఆయనను నమ్ముతున్నావ్ కాబట్టి ఆయన్ను ప్రేమిస్తావ్. నీ నమ్మకాన్ని బట్టి నీకు రక్షణ, నీ ప్రేమను బట్టి నీకాయన అభయం, ఆశ్రయం లభ్యమవుతాయ్.

## ప్రేమ - ఆదరణ - ఆవయాలు

**3. "యేసు తన తల్లియు, తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి 'అమ్మా, ఇదిగో నీ కుమారుడు అని తల్లితో చెప్పెను -** యోహాను 19:26.

ప్రభువు ఘోరాతి ఘోరాంగా హింసించబడి ప్రాణాలు విడిచే ఘట్టమిది. అప్పగింతల సమయం. ఇతరుల సానుభూతిని, జాలిని, కన్నీళ్ళను ఆకాంక్షించే సమయం. అయితే ప్రభువు ..... నిలుచుండి చూస్తున్న తల్లిని, తననెంతో ప్రేమించిన, తనచే ప్రేమించబడిన శిష్యుడైన యోహానును తన దాపునకు రమ్మని కళ్లతోనే సూచించాడేమో! వారిద్దరూ దగ్గరకు రాగానే తన తల్లి బాగోగులు చూసుకొమ్మని ప్రియ శిష్యుడైన యోహానుకు అప్పచెప్పాడు ప్రభువు. అయితే ఆయన యితర శిష్యులేమయ్యారు? మానవ రక్త సంబంధం కంటే క్రీస్తు రక్త సంబంధం గొప్పది. ఎవరు ఆయన తల్లి? అన్నదమ్ములు? మత్తయి 12:48-50 లో ఆయన ఏమన్నాడో చూడండి.

'నేనే ఘోరమైన స్థితిలో వున్నాను. నీ విషయం నేనేం పట్టించుకోగలను?' అని ప్రభువు తల్లితో అనలేదు. ప్రేమ స్వప్రయోజనాన్ని విచారించుకోదు. ఈనాడు కన్న తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో నిరాశ్రయులుగా గాలికి వదిలేసిన కృతఘ్నులైన పిల్లలెంత మందో ఈనాడు అక్రమం విస్తరించడం చేత అనేకుల ప్రేమ చల్లారి, ఆరిపోయి ఆవిరై పోతోందీనాడు.

ప్రేమ మాటలతో కాదు ఆచరణలో చూపించాలి. తన తప్పును బట్టి క్షమించక నొక భర్త భార్యను ఇంట్లో నుండి గెంటేస్తే ఆమె ఆత్మహత్య చేసుకోవాలని వెళ్తూ వెళ్తూ నేను నిర్వహిస్తున్న సభకు వచ్చి సందేశాన్ని విని యేసును హత్తుకొంది. 'ఈ లోకంలో నాకిక ఏ ఆశ్రయము లేదు' అన్న ఆమెకు తెగించి ఆశ్రయ మిచ్చినందున ఈనాడు చిన్న బిడ్డల మధ్య అద్భుతమైన సేవ చేస్తోంది. హల్లెలూయా!

అయితే నేడు సంఘం అభాగ్యుల, అనాథల, పేద విధవల, దిక్కులేని పిల్లల అక్కరలు తీర్చి ఆశ్రయమిచ్చి ఆదరించి ప్రేమ చూపే కరుణామయ వ్యవస్థగా వుందా లేక కేవలం ఆదివారం ఆదివారం వచ్చి కాస్తా పాపాన్ని కడుక్కొని వెళ్లే కాలువ వలె, పాదాల కంటిన మట్టిని తుడుచుకునే జీవం లేని తివాచి వలె వుందా?

ప్రభుత్వాలు చేయలేని పనులను క్రైస్తవ సమాజాలు చేయగలగాలి. దుఃఖితులను ఓదార్చాలి. సడలిన మోకాళ్ళను బలపరచాలి. ఆకలి గొప్ప వారికి అన్నం పెట్టాలి. దప్పిగొన్నవారి దాహాన్ని తీర్చాలి. పతనమైన కుటుంబాన్ని పునర్నిర్మించాలి. వృద్ధులకు ఆశ్రయాలు నెలకొల్పాలి. అనాధ అబలలకు దారిచూపాలి. తల్లిదండ్రులు లేని పిల్లలను కంటికి రెప్పగా కాపాడ్తూ పోషించాలి. అనాథలై ఆత్మహత్యలకు తలపడని పరిస్థితులను దీనులకు కల్పించాలి.

సమాజ సంక్షేమ కార్యక్రమంలో నేటి సంఘం ప్రాముఖ్యతేంటి? తల్లిలాంటి సంఘాన్ని కాపాడ్డంలో, పోషించడంలో పెంపొందించడంలో నేటి యువత ప్రాముఖ్యత ఏమిటి? సంఘాన్ని పోషించే నిమిత్తం తమ సమస్త శక్తియుక్తులను వినియోగించి రక్తం మరిగించి చెమటోడ్చి ప్రార్థనా పూర్వకంగా కృషిచేసే యువతీయువకులు నేడు సంఘంలో వున్నారా? యోహానులాంటి కృషిచేసే యువతీయువకులు నేడు సంఘంలో వున్నారా? యోహానులాంటి శిష్యులు సంఘభారాన్ని మోయడానికి సంసిద్ధులుగా వున్నారా? లేక క్రీస్తు సంఘం దిక్కులేని విధవరాలివలె విడుబడిన దానిగా వుందా? నేడు సంఘాన్ని ఆర్థికంగానే గాక ఆత్మీయంగా, మానసికంగా మనం బలపరచాలి.

'నా మందిరంలో ఆహారం (వాక్యాహారం) సమృద్ధిగా వుండునట్లు మీ దశమ భాగాలను ప్రతిష్ఠితార్పణలను నా సంఘంలోనికి తెమ్మని వాక్యం ద్వారా దేవుడు మనలను హెచ్చరిస్తున్నాడు. లేనట్లైతే మనం దేవుని జేబు దొంగలుగా వుంటాం (మలాకీ 3:8). మనం కోటానుకోట్ల రూపాయలు సంపాదించుకొని స్వంత సామ్రాజ్యాలు, కాలేజీలు, బిజినెస్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ స్థాపించుకోవడానిక్కాదు. దేవుని సంఘాన్ని పోషించడానికి, సంఘంలోని పేదలను ఆదుకోవడానికి, అనాథలకు ఆర్థిక సహాయం చేయడానికి, పేద విధవరాండ్రకు, పిల్లలకు అన్నం పెట్టడానికి, అలా చేస్తే మనం క్రీస్తుకు చేసినట్లే (మత్తయి 25:35-40). అప్పుడాయన రాకడలో విస్తార ప్రశంస, దీవెనలు మనకు దొరుకుతాయ్.

## ప్రేమ - ఎడబాటు

**4. "ఏలోయీ, ఏలోయీ లామాక్తానీ అని బిగ్గరగా కేక వేసెను. ఆ మాటలకు నా దేవా, నాదేవా, నన్నెందుకుచేయి విడిచితివని అర్థము'** మార్కు 15: 34.

ప్రేమ ఎడబాటును సహించలేదు. కానీ తాత్కాలిక ఎడబాటు ప్రేమ నింకా పెంపొందించేదిగానే వుంటుంది. ప్రార్థనల నిమిత్తం మాత్రమే తప్ప యిక ఏ సమయంలో కూడా ఒకరినొకరు ఎడబాసి వుండొద్దని వాక్యం భార్యభర్తలకు సలహా యిస్తోంది.

ఒకసారి నొక యిల్లాలు గల్ఫ్ దేశంలో పనిచేయడానికి బయల్దేరి వెళ్తోంది. భర్త పిల్లలు ఇండియాలోనే వుండిపోతున్నారు. ఆమె ప్రయాణ సందర్భంగా నేను ప్రార్థన చేయాల్సివచ్చింది. భర్త, బిడ్డలను వదలి వెళ్ళక ఆమె భోరున విలపిస్తోంది. భర్త మౌనంగానే రోదిస్తున్నాడు. ఇక పిల్లల సంగతి చెప్పనక్కర్లేదు. కానీ ఆమె వెళ్ళక తప్పదు లేకుంటే ఆకలితో ఆ కుటుంబమంతా మలమలా మాడిచస్తారు.

**"నేను నా తండ్రియు ఏకమై యున్నామని'** (యోహాను 17:22). అనేకసార్లు ప్రభువు సెలవిచ్చాడు. ఆయనను క్షణమైనా వదలివుండడానికి కుమారునికెంత మాత్రం ఇష్టంలేదు. అలాగే తండ్రికి కూడా, కానీ మానవాళి రక్షణ నిమిత్తం ఆ ఎడబాటు తప్పదు. మానవాళి పాపమంతా కుమారుని మీద మోపబడి ఆయన మొత్తబడ్తుంటే చూచి సహించడం తండ్రి తరం కాదు. ఆయన ముఖం తిప్పి వేసుకోవాల్సిందే. పతనమైన మానవుని చేయి తిరిగి పట్టుకోవాలంటే, పరలోక తండ్రి పాపముగా చేయబడిన తన కుమారుని చేతిని వదలిపెట్టాల్సిందే. దేవునికి దూరం చేయబడిన తన కుమారుని చేతిని వదలిపెట్టాల్సిందే. దేవునికి దూరం కావడమే నరకం. అట్టి నరక శిక్షను, ఎడబాటును సిలువపై కుమారుడు అనుభవిస్తూ నా దేవా! నా దేవా! నన్నెందుకు చేయి విడిచావని సిలువలో ఆక్రోశిస్తున్నాడు. అట్టి సిలువలోని ఎడబాటును ఏకాంతవాసాన్ని అనుభవించిన ఘడియలున్నాయా? నీ భర్తనో లేక భార్యనో, పిల్లలనో, తల్లి దండ్రులనో, మిత్రులనో కోల్పోయి ఎడబాటునుబట్టి, ఏకాంత వాసాన్ని బట్టి లోలోపలే కుమిలి, కుమిలి ఏడుస్తున్నావా? నీ ఎడబాటును ఏసయ్య అర్థం చేసుకోగలడు. ఆయన నిన్ను ఆదరించగలడు. నిన్ను ఆదుకోగలడు. ఎందుకంటే ఎడబాటంటే ఎరుగనటువంటి వాడు కాదాయన.

'వారి యావద్బాధలో ఆయన పాలు పొందెనని' వాక్యంలో వ్రాయబడింది. అనేకసార్లు దేవుడే నిన్ను చేయి విడిచినట్లనిపించి ఆక్రోశిస్తున్నావా? 'మహోన్నతుని దక్షిణ హస్తము మార్పు నొందెననుకొనుటకు నాకు కలిగిన శ్రమయే కారణము అని కీర్తన కారుడు సెలవిస్తున్నాడు (కీర్తన 77:10) 'దేవుడు నిత్యము విడనాడునా?

**'నిన్ను విడువను, ఎడబాయనని'** (హెబ్రీ 13:5) వాగ్దానం చేసిన దేవుడు ఎన్నటెన్నటికి .... తండ్రి కుమారుని విడనాడలేదు.

**'ఆయన తన పరిశుద్ధుని శరీరాన్ని పాతాళంలో కుళ్లుపట్టనియ్యలేదు'** (కీర్త 16:10). పాతాళంలో సహితం తండ్రి కుమారునికి తోడుగా వున్నాడు. క్రీస్తు అక్కడి పాతాళ శక్తులను జయించి చెరను, చెరగా పట్టుకొని విజయశాలిగా పైకి వచ్చాడు. హల్లెలూయా. కొంచెము కాలం శ్రమపడిన పిమ్మట ఆయనే మనలను స్థిరపరచి పూర్ణులుగా చేసి బలపరుస్తాడు (1పేతు 5:10) తన అరచేతిలో నిన్ను చెక్కుకొన్న ప్రభువు నిన్ను ఎన్నడు ఎట్టి పరిస్థితుల్లో కూడా విడనాడడు. మరణం ద్వారా నీ ప్రియులతో తాత్కాలికంగా నీకు ఎడబాటు కలిగినా తన రెండవ రాకడలో వారిని తిరిగి తన వెంటబెట్టుకొని వస్తాడు ప్రభువు. నీవు తల నెరసి వృద్ధునివైనా ఆయన నిన్ను ఎడబాయడు. (1థెస్స 4:14) (కీర్తన 71:18).

## ప్రేమ-శ్రమ

**5. యేసు - నేను దప్పిగొనుచున్నాననెను** (యోహాను 19:28)

నేను దప్పిగొనుచున్నాను (యోహాను 19:28) అని ప్రభువు లేఖనాలు నెరవేరుటకై పలికిన ఆ మాటలో ప్రభువు శారీరక శ్రమ, ఆర్ద్రత, తృష్ణ కనిపిస్తున్నాయి. మనకు ప్రభువు సంసిద్ధ పరచిన రక్షణ కేవలం క్రీస్తు నందలి విశ్వాసాన్ని బట్టి మనకు ఉచితంగా లభించేదైనప్పటికినీ అదెంతో అమూల్యమైంది క్రీస్తు మనకొరకు ఎంతగానో శరీరమందు కూడా శ్రమపడ్డాడు (1పేతు 4:1). ఈమాట ఆయన శరీరంలో అనుభవిస్తున్న ఘోర హింసను, శ్రమను తెలియజేస్తున్నాయి. యేసు ప్రభువు సాక్షాత్ దేవుడు కాబట్టి వొక మ్యాజిక్ వలె భ్రమపరచే రీతిగా సిలువ శ్రమలను అనుభవించలేదు. He suffered in the body. So he knows our Physical sufferings also. ఆయన శరీరకంగా శ్రమపడ్డాడు కాబట్టి ఆయనకు మన శరీరక శ్రమలు కూడా బాగా తెలుసు. కాబట్టి మనకాయన సహాయపడగలడు.

మూడవదిగా ఆయన తృష్ణ ఆత్మీయమైంది. 'నేను దప్పిగొన్నాను. నాకు దాహమునకు నీళ్ళిమ్మని' సమరయస్త్రీని అడిగిన ప్రభువు ఆమె వద్ద నీళ్లు పుచ్చుకున్నట్లు ఎక్కడ కనిపించదు. వాస్తవానికి ఆయనకున్న దాహం నశిస్తున్న ఆత్మలను గూర్చిన దాహమే అని మనం అర్థం చేసుకోగలం.

నిజానికి మనకు నశిస్తున్న ఆత్మలను రక్షించాలనే తృష్ణ వుందా? భారతదేశంలో నేటికీ యేసుప్రభుని పేరు వినని వారు

40 కోట్లమంది వున్నారని వొక అంచనా. వారికి క్రీస్తును గూర్చి తెలపాలనే ఆశ మనకుందా? కోత నేటికి విస్తారమే (లూకా 10:2). మరి పనివారు కొద్దిమందే. నీవొక పనివానిగా నిన్ను నీవు ఎందుకు సమర్పించుకోగూడదు? నీ బిడ్డలలో వొకరిని ఎందుకు సమర్పించకూడదు?

మనం ప్రేమించిన వారి ఇష్టాన్ని నెరవేర్చడం కొరకు మనం ఎంత శ్రమకైనా తెగిస్తాం. మరి మనం ప్రభువును ప్రేమిస్తున్నట్లైతే ఆయన దాహాన్ని తీర్చడానికి మనం సంసిద్ధులమవుతాం.

నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు అని వాక్యం ప్రకటిస్తోంది. (మత్తయి 5:6) వారు తప్పకుండా తృప్తి పరచబడ్తారు. అవినీతిమయమైన నేటి ప్రపంచంలో నీతి నిమిత్తం నిజమైన ఆకలిదప్పులు నీకున్నాయా?

సంసోను గాడిద దవడ ఎముకతో తన శత్రువులైన ఫిలిష్తీయులలో వేయిమందిని కూల్చిన తర్వాత అతడు బహుగా దప్పిగొన్నాడు. చనిపోయేంతగా దప్పిగొని దేవునికి మొర పెట్టినపుడు దేవుడు లేహీలోని వొక గోతిని చీల్చాడు. అప్పుడు సంసోను ఆ నీళ్లు త్రాగిన తర్వాత అతని ప్రాణం తెప్పరిల్లి బ్రతికాడు. దానిపేరు నేటివరకు ఏన్హక్కోరే అనగా పిలిచిన వానివూట (న్యాయ 15:15-19).

దప్పిగొన్నవారలారా నా యొద్దకు వచ్చి దాహం తీర్చుకోండి అని పిలుస్తున్న (యోహాను 7:37-39) యేసుప్రభువు మాత్రమే మన ఆత్మీయ దాహాన్ని తీర్చగలడు. ఇక లోకంలోని సిరిసంపదలుగానీ, ఇండ్లు, భూములు, పేరు ప్రతిష్టలు .... యింకేవి కూడా మన ఆత్మ దాహాన్ని తీర్చలేవు.

మనలోని పాపదాహాన్ని అంతరింపజేసి పరలోకరాజ్యం నిమిత్తం ఆత్మీయ దాహాన్ని కలుగజేసే ప్రభుని నేడే సమీపించి ఆయనను వేడుకుందాం. అప్పుడాయన తన వాగ్దానం మేరకు మనలను తన పరిశుద్ధాత్మతో నింపుతాడు. మనలోనే ఆ జీవజల వూట నిరంతం వూరుతూ వుంటుంది. మనం నీరు కట్టిన తోటవలె ఆత్మీయంగా ఎప్పుడూ వుబుకుతూ వుంటాం (యెషయా 58:11).

## ప్రేమ - జయం

**6. "యేసు - సమాప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను"** (యోహాను 19:30)

నిజమైన ప్రేమ ఎప్పుడు జయిస్తుంది. ప్రేమ అజరామరం. అగాధ సముద్రజలం ప్రేమజ్వాలను ఆర్పివేయలేదు. నదీ ప్రవాహా జలాలు దాన్ని ముంచి వేయలేవు (పరమ 8:7) ప్రేమ మరణానికంటే బలీయమైంది.

సిలువ శ్రమల అంతంలో యేసుప్రభువు 'సమాప్తమైంది' అని వొక విజయకేకను విశ్వమంతా మార్మోగేలా విన్నవించాడు. అంటే ఆయన శ్రమలు సమాప్తమయ్యాయనా? ఆయన 'ఇహలోక జీవితం' సమప్తమైందనా? సాతాను పన్నాగాలు సమాప్తమయ్యాయనా? భూలోకంలో తండ్రి చిత్తాన్ని నెరవేర్చే కార్యం సమాప్తమైందనా?

ముఖ్యంగా 'రక్షణ కార్యం' సమాప్తమైంది అని దాని అర్థం. పాపి రక్షింపబడడానికి ఆవశ్యకమైన పాప ప్రాయశ్చిత కార్యక్రమం ముగిసింది. దేవాలయపు తెర నడిమకి చినగబోతోంది. పరిశుద్ధుడైన తండ్రికి పాపియైన మానవునికి మధ్యగల అంతరం. అడ్డు తొలగిపోయాయి రక్షణ సంసిద్ధమైంది.

పాతనిబంధన గ్రంథంలో విశ్రాంతి దినాన్ని ఆచరించకుండా పనిపాటలు చేసుకునే యూదులను మోషే ధర్మశాస్త్రానుసారం రాళ్లతో కొట్టి చంపేవారు.

యేసుప్రభువు 'రక్షణ కార్యాన్ని' సిలువలో సంపూర్తి చేసి ముగించాడు. ఇంక ఆయనను విశ్వసించిన పాపి కృప వలన రక్షింపబడి ఆయన అనుగ్రహించు విశ్రాంతిలోనికి యథేచ్ఛగా ప్రవేశించవచ్చు. ఇక క్రియలలో ఏమాత్రం నిమిత్తం లేదు. యేసుప్రభువు సిద్ధంచేసిన రక్షణ కార్యానికి తమ స్వంత స్వనీతిక్రియలను జోడించాలనుకున్నా, లేక ఆయన రక్షణ కార్యంలో ఏది తొలగించాలని ఎవ్వరు తలపెట్టినా వారు శాపగ్రస్థులు, మరణపాత్రులు.

ఆయన సంపూర్ణం చేసిన 'రక్షణ అంగీకరించడమే మనం చేయాల్సిన పని. తీర్థయాత్రల ద్వారా, ధర్మకార్యాల ద్వారా యింకేరీతిగా కూడా మనం రక్షణను పొందలేం. మానవ రక్షణ కొరకు నేనింకా ఏదో చేయబోతున్నాని ఎవరు పలికినా అది వట్టిమాట. అట్టి సిద్ధాంతాన్ని అంగీకరించే వారు అవివేకులు.

'విందు భోజనం' సిద్ధం చేయబడింది. కానీ యింకా దానికేదో చేయాలనుకునే వారు చేర్చాలనుకునేవారు బుద్ధిహీనులు. సాతాను వారిని తప్పుత్రోవ పట్టిస్తోందని సులువుగా మనం గ్రహించగలం.

సిలువ విజయానికి సంకేతం. యేసు మరణం మానవాళికిచ్చింది. జీవం శత్రుమూకలను సంపూర్ణంగా సంగ్రామంలో ఓడించి అణచిన విశ్వవిజేత. యేసుప్రభువు పలికిన యూదా గోత్రపు సింహ నినాదమే 'సమాప్తం'. ప్రియపాఠకా! నీవీ సత్యాన్ని గ్రహించావా? నీ భూత, భవిష్యత్, వర్తమాన కాల పాపాల నిమిత్తం యేసుప్రభువు ఒకసారే సిలువలో తన ప్రాణాన్ని బలిచేసి సమస్తాన్ని చేశాడు.

"యేసుక్రీస్తు యొక్క శరీరం ఒక్కసారియే అర్పించబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి యున్నాము".

.... ఈయనయైతే పాపముల నిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి అప్పటి నుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడువరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను. ఒక్క అర్పణ చేత ఈయన పరిశుద్ధ పరచబడువారిని, సదాకాలమునకు సంపూర్ణులుగా చేసియున్నాడు (హెబ్రీ 10:10-14). కాబట్టి దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా సంసిద్ధంచేసిన పరలోక విందులో విశ్వాసము ద్వారా పాలుపంపులు పొందుదాం. హల్లెలూయా!

అనేక సంఘాలు, విశ్వాసులు తమ తగాదాలను కోర్టులకు, ఇహలోక న్యాయాధీషులకు అప్పగిస్తున్నారు. కొందరైతే తమ సమస్యలను గూండాలకప్పగిస్తున్నారు. కొందరు స్వంత బలం, జ్ఞానంతో తమ సమస్యలను తామే పరిష్కరించుకోజూచి విఫలులవుతున్నారు.

ప్రియ పాఠకా! నీ సమస్యలను నీవు ఎవరికి అప్పగిస్తున్నావు? నీ మరణానంతరం నీ ఆత్మ సాతాను కప్పగించబడ్తుందా?

మోషే శరీరాన్ని గూర్చి సాతాను ప్రధాన దూత మిఖాయేలుతో వాదించాడు. దేవుడే అతని శరీరాన్ని పాతిపెట్టాడు. పునర్జీవుడైన మోషే రూపాంతర కొండమీద ఏలియాతో కలసి యేసుప్రభునితో మాట్లాడ్తు వుండడం మనం చూడగలం.

ఈ విశ్వంలో సర్వాధికారం దేవుని కుమారుడైన క్రీస్తుకు అప్పగింపబడింది. ఆయన చేయదలచుకున్న సమస్తాన్ని చేయగలడు. కాబట్టి అట్టి ఆత్మలకు అధ్యక్షుడు, కాపరియునైన ప్రభునికి మన సమస్యలను మన ప్రాణాత్మ శరీరాలను అప్పగించుకొందాం. స్తెఫను భక్తుడు మరణ ఘడియలో ప్రార్థించి, ' ప్రభువా! నా ఆత్మను చేర్చుకొమ్మని' పలికి ప్రభువు నందు నిద్రించాడు.

ఈ లోకంలో నీ విశ్వాస జీవితాన్ని బట్టి దేవుని చిత్త ప్రకారం బాధపడ్తున్నట్లైతే నీవు సత్ప్రవర్తన కలిగి నమ్మకమైన సృష్టికర్తకు నీ ఆత్మను అప్పగించుకోవాలని పేతురు భక్తుడు మనలను హెచ్చరిస్తున్నాడు (1పేతురు 4:19).

ఒకప్పుడు దుర్నీతి సాధనాలుగా పాపానికి మన అవయవాలను అప్పగించిన మనం మృతులలో నుండి సజీవులమనుకొని మన అవయములను నీతిసాధనాలుగా దేవుని కప్పగించుకోవాలని, మనలను మనమే దేవునికి అప్పగించుకోవాలని పౌలు భక్తుడు కోర్తున్నాడు (రోమా 6:13).

అలా ప్రభుని కప్పగించుకొన్న మనం మన శరీరానికేమైనా సరే మన ఆత్మలు ప్రభుని హస్తాలలో భద్రంగా వుంటాయని అందుకే యోబు భక్తుడు "అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమి మీద నిలుచుననియు నేనెరుగుదును. ఈలాగు చర్మము చీకిపోయిన తరువాత శరీరముతో నేను దేవుని చూచెదను' అని నిరీక్షణతో మాట్లాడుతున్నాడు (యోబు 19:25-26).

## ప్రేమ - అభయం

**7. యేసు గొప్ప శబ్దముతో కేకవేసి - తండ్రీ నీచేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను** (లూకా 23:46).

అప్పగింతలనేవి చాలా ప్రాముఖ్యమైనవి. పెళ్లైన కూతురిని అత్తారింటికి సాగనంపుతూ తల్లిదండ్రులు కంట తడిపెట్టుకొంటూ అల్లుని నమ్మి అతనికి అప్పగిస్తారు. మరణపడక మీదున్న కోటీశ్వరుడు తన వారసులకు ఆస్తిని గూర్చి తగు సూచనలిచ్చి ఆస్తిని వారికప్పగిస్తాడు.

ఇక్కడ ప్రభువైతే తన ఆత్మను పరలోక తండ్రికి అప్పగిస్తున్నాడు. దేవుడు సర్వ ఆత్మలకు దేవుడని వాక్యంలో వ్రాయబడింది. మానవ శరీరం మట్టిలో నుండి వచ్చింది. కాబట్టి తిరిగి మట్టిలోనికి పోతుంది. ఆత్మ అయితే దాని దయచేసిన దేవుని యొద్దకు తిరిగి వెళ్తుంది. ఆత్మకు మరణంలేదు. కానీ యేసుప్రభువు దేహం కుళ్లిపోలేదు. ఎందుకంటే ఆయన మట్టి నుండి తీయబడిన వాడు కాడు. ఆయన మహిమాన్వితుడు. పరిశుద్ధాత్మ శక్తి వలన కన్య మరియకు జన్మించిన మానవాతారియైన దేవాదిదేవుడాయన. ఆయన దేహం సమాధిలో పాతిపెట్టబడినా అది కుళ్లిపోలేదు.

ఈ సందర్భంగా ప్రభువు మరణిస్తూ తన ఆత్మను పరలోక తండ్రికి అప్పగిస్తున్నాడు. మానవ ఆత్మలన్నీ వొకనాడు తండ్రి యొద్దకు మరలి వెళ్లాలనే సత్యాన్ని యిందు మూలంగా గ్రహిస్తున్నాం. మన ప్రాణాత్మ శరీరాలను పరలోక తండ్రికి మనం అప్పగిస్తున్నామా?

పాపం చేసి, విశ్వాసం నుండి తొలగిపోయిన హుమయునైను, అలెక్సంద్రును దూషింపకుండ శిక్షింపకుండుటకై సాతానుకు తాను అప్పగించినట్లు పౌలు భక్తుడు వ్రాస్తున్నాడు (1తిమో 1:18-20).

అలాగే సవతి తల్లితో పాపం చేస్తున్న సంఘస్తుని శరీరేచ్ఛలు నశించి యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు వానిని సాతానుకు అప్పగించాలని పౌలు భక్తుడు కొరింధి సంఘమునకు వ్రాస్తున్నాడు (1 కొరింథి 5:5).


మనం స్వఇచ్ఛానుసారం మన దేహాలను, నేడు మన సంఘ సమస్యలను, కుటుంబ సమస్యలను ఎవరికప్పగిస్తున్నాం?

## శుభసందేశ వార్తలు

'అద్భుతఘడియ' మహాసభలు ................ మణిపూర్ రాష్ట్ర రాజధానియైన ఇంఫాల్‌లో జరిగాయ్. రాష్ట్రమంతా టెర్రరిజంతో అట్టుడికి పోతోంది. స్కూళ్లు మూసివేయబడ్డాయ్. గవర్నర్ బంగ్లాలోనే బాంబులతో నిండిన కారును కనుగొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రెనేడ్ దాడిని తప్పించుకున్నాడు. ఇటువంటి అపాయకరమైన పరిస్థితుల్లో మన సభలు అక్కడ జరిగాయ్. మొదటిరోజు సభలకు వచ్చినవారి వాహనాలు కొన్ని ధ్వంసం చేయబడ్డాయ్. ఆ మధ్య రాత్రిలో నేను గాఢనిద్రలో వుండగా పెద్ద గొడవ జరిగిందని చెప్పారు.

అయితే ప్రభువు ఆశ్చర్యకరంగా సమస్తాన్ని అణచివేశాడు. ఎందుకంటే రెండవరోజు ఉదయకాలమే జిల్లా AIDS ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ తన భార్య కుమారునితో సహా వచ్చాడు. తన కుమారుడు 105 డిగ్రీల జ్వరంలో విలవిలలాడి పోతుండే వాడని ఎన్ని మందులిచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని, కానీ రాత్రి మీటింగ్‌కు వచ్చిన తన భార్య నేను ప్రార్థన చేసి యిచ్చిన నూనె వ్రాసినప్పుడు ఆశ్చర్యకరంగా ఆబిడ్డ స్వస్థపడి మంచం మీద నుండి లేచి బయటికి వెళ్లి ఆడుకోవడం తనకెంతో ఆశ్చర్యాన్ని కలుగజేసిందని చెప్పాడు. తాను విశ్వాసంతో తన కిడ్నీ నొప్పి నిమిత్తం కూడ ఆ నూనె రాసుకున్నప్పుడు స్వస్థత జరిగిందని చెప్పాడు. అంతేకాదు. ఒక వయోవృద్ధుడు కర్రపోటున వచ్చి మొదటి రోజు ప్రార్థన చేయించుకొని రెండవరోజు గంతులేస్తూ నాట్యం చేయడం అనేకులను విభ్రాంతి పరచింది. దేవుడు తన కృప వలన గొప్ప సభలను జరిగించాడు. దేవునికే మహిమ కలుగును గాక! రెండవదిగా దేవుడు డా॥ జేకిని మహాద్భుతంగా సంగీత పరిచర్యలో వాడుకొన్నాడు. ఈ సభల కన్వీనర్‌గా పాస్టర్ మాంగా చక్కని ఏర్పాట్లు సమకూర్చారు.

# సత్యసాక్ష్యాలు



## 1. 7 TIMES ALL NIGHT PRAYERS కి రావడం వల్ల హృదయవాంఛ నెరవేరింది

నేను హిందూ కుటుంబం నుండి వచ్చాను. నిష్ఠగల హైందవున్ని. 6 సార్లు మాల వేసుకొని శబరి వెళ్ళాను. దేవున్ని నమ్ముకొని 1సం॥ అయ్యింది. శాంతవర్ధన్‌అయ్యగారి T.V. సందేశాల ద్వారా రక్షింపబడి, బాప్తిస్మం పొంది ప్రతి ఆదివార ఆరాధనలో పాల్గొంటున్నాను. శాంతవర్ధన్‌గారు నన్ను 7 All Night Prayers కి రమ్మన్నారు. నేను Medical Representative గా 10 సం॥ల నుండి పనిచేస్తున్నాను. కానీ నా జీతం 15 వేలు అదీ కూడా Manager గా Promotion వచ్చిన తర్వాతనే. కానీ నాకు 25 వేల జీతం సంపాదించాలనేది నా హృదయ వాంఛ. ఆరు All Night Prayers కి వచ్చాను ఇక ఒక్కసారి వస్తే 7వ సారి అవుతోంది ప్రభువా! నా కోరికను తీర్చండి ఒక సం॥ నుండి ఏది అడిగినా అది కాదనక అయ్యగారి ప్రార్థనల ద్వారా నాకు దయచేశారు అని ప్రార్థించాను. 18 వేలు అయ్యింది నాజీతం కానీ నా చూపంత 25వేలు మీదనే వుంది. ఇంకా All Night Prayers కి 3 రోజులే వుంది నేను సాక్ష్యం చెప్పాలి అని నా మనస్సులో నేను ప్రార్థిస్తుండగా శనివారానికి ముందు బుధవారం అద్భుతంగా Chennai నుండి Call Letter వచ్చింది. ఆ Letter చదివి ఎంతో ఆశ్చర్యంతో, ఆనందంతో దేవున్ని స్తుతించాను. నా జీతాన్ని దేవుడు ఇప్పుడు నేను అనుకున్నంత యిచ్చారు. 25 వేలు ఇచ్చారు. దేవునికే మహిమ. అయ్యగార్కి వందనాలు. ఈ ఎల్షద్దాయ్ చర్చిలో 7 All Night Prayers కి ఎవరైతే కచ్చితంగా హాజరవుతారో దేవుడు తప్పక వారి జీవితాల్లో తప్పక అద్భుతాలు చేస్తారని నా జీవితమే నా సాక్ష్యమే నిదర్శనం. వారి ప్రార్థనల వలన దేవుడు నాకు ఇద్దరు కుమారులను కూడా గ్రహించాడు. – శ్రీ జాన్ హనుమంతరావు, గుంటూరు.


## 2. దైవజనులు శాంతవర్ధన్‌గారు ప్రార్థించగా గవర్నమెంట్ జాబ్ వచ్చింది

1980 నుండి అయ్యగారు నాకు బాగా తెలుసు. అయ్యగారి ప్రార్థన ద్వారానే నాకు నర్స్‌గా Govt. Job వచ్చింది. అప్పటి నుండి రిటైర్డ్‌మెంట్ స్టేజి వరకు వారు ఆత్మీయంగా ప్రార్థనలో ఎంతగానో నడిపించినాడు. ఇప్పుడు మాకు సొంత గృహం కావాలని అయ్యగార్ని ప్రార్థించమని అడుగగా అయ్యగారి ప్రార్థనల వల్ల మేము ఒక గృహాన్ని అడిగితే దేవుడు అద్భుతంగా మాకు రెండు గృహాలను సొంతవాటిని మాకు దయచేశాడు. దేవునికే మహిమ. మా నిమిత్తం భారంతో ప్రార్థించిన అయ్యగార్కి వేలాది వందనాలు. కృతజ్ఞత కానుకగా ఒక T.V. కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తున్నాం. దేవునికే మహిమ. – శ్రీమతి ఝాన్సీ, భీమవరం.



## 3. పాపకు అద్భుత స్వస్థత

మా పాప ఎంతో మానసికంగా కృంగిపోయింది. ఆ పాప మానసిక స్థితి నిమిత్తం మేము ప్రతినెల 2వేలు ఖర్చుపెట్టేవారం, తిరగని హాస్పటల్ లేదు, చూపించని డాక్టర్స్ లేరు. కానీ అద్భుతంగా శాంతవర్ధన్‌అయ్యగారి గూర్చి తెలుసకొని మేము గుంటూరు ఎల్షద్దాయ్ చర్చిలో జరిగే All Night Prayer కు రావడం అయ్యగారిచే వ్యక్తిగతంగా పాప నిమిత్తం ప్రార్థన చేయించుకోవడం జరిగింది. అయ్యగారి ప్రార్థన ద్వారా మేము 5వ All Night Prayers కి వచ్చాం. మేము పోయిననెల అంటే All Night Prayer కు రావడం start అయ్యి 4వ నెల నుండీ పాపకు మందులు వాడటం ఆపేసాము ఇది 5వ నెల. దేవుడు పాప విషయంలో ఎంతో గొప్ప అద్భుతం చేశాడు. ఇప్పుడు పాప 90% బాగైపోయింది. దేవునికే మహిమ. ప్రార్థించిన అయ్యగార్కి వందనాలు. కృతజ్ఞతగా ఒక T.V. Programme ని Sponser చేస్తున్నాం. – శ్రీ నాగిరెడ్డి, పాల్వంచ.



## 4. మెడిసిన్‌లో సీట్ వచ్చింది.

నేను ఈ సాక్ష్యాన్ని ఒక సం॥ ముందే చెప్పవలసి వుంది కాని Problems వల్ల రాలేకపోయాను. 2 years ముందు నేను Medicine Exam వ్రాసేముందు All Night Prayers గురించి విని మా తల్లిదండ్రులతో కలసి Prayer కి వచ్చి అంకుల్‌చే ప్రార్థన చేయించుకున్నాను. అద్భుతంగా Medicine లో Seat వచ్చింది. ఇప్పుడు నేను మెడిసిన్ చేస్తున్నాను. ప్రార్థించండి. నా నిమిత్తం ప్రార్థించిన అంకుల్‌గార్కి నా వందనాలు. దేవునికే మహిమ కల్గును గాక! – శ్రీ వినయ్, వరంగల్.



## 5. Fits నుండి అద్భుత స్వస్థత

ఈరోజు ఆదివారం ఆరాధనకు రావాలని ఎంతో ఆశతో వుండగా ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు మా చిన్న కుమారునికి fits వచ్చాయి. ప్రతిరోజు Medicine వేస్తునే వున్నాం. వెంటనే Vijaybabu Uncle కి, ఉమారాణి Aunty కి ఫోన్ చేసి ప్రేయర్ చేయించుకున్నాం. దేవుడు అద్భుతంగా స్వస్థపర్చాడు. ఎప్పుడూ fits వస్తే 10 ని॥లు వుండేవి కానీ ఈసారి 3 ని॥లు మాత్రమే వుంది. తర్వాత హాస్పిటల్ కి వెళ్తే ఒకరోజైనా వుండాలి అనేవారు కానీ ఈసారి బాబు నేను హాస్పిటల్‌లో వుండను చర్చికి వెళ్ళాలి అని గొడవపెట్టి వచ్చేశాడు. అద్భుతంగా దేవుడు బాబుకి స్వస్థత నిచ్చి ఆరాధనకు వచ్చేలా చేశాడు. దేవునికే మహిమ. – శ్రీమతి పద్మజ, గుంటూరు.

## 6. రావాల్సిన 10 లక్షల AMOUNT SANCTION అయ్యింది.



నేను All Night Prayer కి Last Month అంటే January లో వచ్చాను. అప్పుడు వచ్చినప్పుడు నా మనసంతా ఎంతో దుఃఖం, వేదనతో నిండుకొని నెమ్మది లేకుండా వుంది. ఇదంతా కేవలం నా కుమార్తెను బట్టి ఎంతో వేదన, కలత చెందాను. ఆ బిడ్డ ఎంతో కోపం, face అంతా ఎలాగో వుండేది. ఆ బిడ్డ కోపాన్ని భరించే శక్తి మాకులేదు. Brother గార్కి నా ప్రార్థనా విన్నపాన్ని చెప్పి ప్రార్థించమని కోరగా, దేవుడు Brother గారు ప్రార్థించి బిడ్డ face లో ఒక ఉగ్రతను, Lion రూపాన్ని నేను చూస్తున్నాను. కానీ ఆ బిడ్డ మీద పని చేస్తున్న ప్రతివిధమైన చీకటి శక్తులను యేసు నామంలో బంధిస్తున్నాం అని ప్రార్థించి, నన్ను ఎంతో ధైర్య పర్చే వాక్యాలు చెప్పి ఎంతగానో ఆదరించారు. ఆ మాటలను బట్టి నేను ఎంతో ఆదరించబడ్డాను. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. దేవుని మహాకృపను బట్టి Brother గారి ప్రార్థనలనుబట్టి All Night Prayer నుండి యింటికి వెళ్ళి మరలా ఇప్పటి వరకు అంటే ఈ All Night Prayer వరకు one month అస్సలాబిడ్డలో కోపమేలేదు. నా యవన బిడ్డ ఏమైతొందోనని ఎంతో కలత చెందిన నన్ను నా బిడ్డను మార్చి నెమ్మదినిచ్చి కుటుంబంలో సంతోషాన్నిచ్చాడు. దేవునికే మహిమ.

అంతేగా నాకు ఒక own house వుండేది. అది 4 సం॥రాలు ఖాళీగా వుంచాను దాన్ని అమ్మోయాలని. కానీ అది అమ్ముడు పోక రెంటికియ్యక అలానే వుంది. నేను All Night Prayer అయిపోయి ఆ తర్వాత sunday worship చూసుకున్న తర్వాత మా వూరి నుండి నాకు ఒక ఫోన్ వచ్చింది. ఆ యింటని rentకి అడుగుతున్నారు. రెండు Portions కావాలట ఇచ్చేటట్లయితే 2 months advance ముందే ఇస్తారట. ఎంతైనా మనదేవుడు గొప్పదేవుడు. మన వూహకందని కార్యాలు చేయగల శక్తిమంతుడు.

నేను Rtd. అయ్యి 1 సం॥ 2 నెలలైంది. కానీ యింత వరకు నాకు రావాల్సిన 10 లక్షలు Pention గానీ Govt. పరంగా రావాల్సిన Amount ఏమీ రాలేదు. ఈ విషయం కూడా Brother గార్కి చెప్పి ప్రార్థన చేయించుకోగా ఒకే ఒక్క వారంటీలోగా within one week నాకు Hyderabad నుండి letter వచ్చింది. అమ్మా మీకు Govt. నుండి రావాల్సిన 10 లక్షల Amount Sanction అయ్యింది. పంపుచున్నాం అని Letter వచ్చింది. దేవునికే మహిమ కల్గును గాక! ప్రార్థించిన అయ్యగార్కి వందనాలు. – శ్రీమతి ప్రమీల, వైజాగ్.

## 7. అద్భుత స్వస్థత కలిగింది.



నేను AC. College లో చదువుకున్నాను. వివాహమైన తర్వాత Vijayawada కు వెళ్ళాం. నేను పిల్లలకోసం అనివస్తున్నాం. నేను చిన్న Job చేస్తున్నాను. కానీ చిన్న Problem వల్ల ఆగిపోయాను. అంకుల్‌తో Prayer చేయించుకున్నాను. మరలా నేను చేసిన Manager Phone చేసి నీవు మరలా Job కి రా అని పదే పదే Phone చేశారు. నేను రానుసార్ అంటే నీవు రాకపోతే నాకు పనాగిపోతుంది. నీవు రావాలి అన్నారు. నాకు థైరాయిడ్ సమస్య వుండేది ఒళ్ళంతా మొహమంతా వాసిపోయి అసలు నా వొళ్ళే నాకు చాలా బరువుగా అన్పించేది. నేను వచ్చి అయ్యగారిచే Prayer చేయించుకున్నాను. అద్భుతంగా దేవుడు నన్ను ముట్టి స్వస్థపరచాడు. దేవునికే మహిమ. ప్రార్థించిన అయ్యగారి నా హృదయ పూర్వక వందనాలు. – శ్రీమతి శ్యామల, విజయవాడ.

## 8. గృహ నిర్మాణం పూర్తయినది.



మేము ఎంతో బలహీనస్థితిలో నేను, నా భార్య కృంగిన స్థితిలో వుండగా అయ్యగారి T.V. కార్యక్రమాన్ని చూసాం. అద్భుతంగా అయ్యగారి అడ్రసు తీసుకొని మేము All Night Prayer కు వచ్చి అయ్యగారిచే Prayer చేయించుకున్నాం. అయ్యగారు ప్రార్థించి మీరు 7 నెలలు All Night Prayer కు రావాలి దేవుడు తప్పక అద్భుతం చేస్తారు. అని మమ్మును ఎంతో ధైర్యపర్చారు. మేము వెళ్లి పొలం పంటవేసి అది చేతికందుతుందా లేదా అని మరలా Prayer చేయించుకున్నాం. అద్భుతం దేవుడు మంచి దిగుబడిని యిచ్చాడు.

అంతేగాక 2 సం॥రాల నుండి మా యింటి స్లాబ్ వేయక డబ్బులేక ఆగిపోయివుండగా ఈ All Night Prayer కు వస్తున్న ఈ సమయంలోనే దేవుడు అద్భుతంగా మాకు ఇవ్వాల్సిన వారు, వారు ఇవ్వాల్సిన డబ్బు కంటే ఎక్కువ డబ్బును యిచ్చారు ( Slab కు సరిపడ) గృహం నిర్మాణం పూర్తగునట్లు చేసిన దేవునికి మహిమ ప్రార్థించిన అయ్యగార్కి నా హృదయపూర్వక వందనాలు. – శ్రీ బాలస్వామి, జలాలపురం.

## 9. దగ్గు నుండి స్వస్థత కలిగింది.



గత 2 నెలలుగా విపరీతమైన దగ్గుతో ఎంతో బాధపడుతున్నాను. నేను తొందరగా Hospital కి వెళ్ళను. వెంటనే Brother గారితో Prayer చేయించుకున్నాను. అద్భుతంగా దేవుడు దగ్గు నుండి స్వస్థత విడుదల నిచ్చాడు. దేవునికే మహిమ. ప్రార్థించిన అయ్యగార్కి నా వందనాలు. – శ్రీమతి వినోలియా, గుంటూరు.

# ఆయన సజీవుడు

## యేసుప్రభువు సజీవుడు అయినాడు అనడానికి గల రుజువులు

**ప్రభువు పునరుత్థానానికి రుజువులను దానికి సంబంధించిన సత్యాలను, వేదాంతవిద్యలో పరిశోధనలు చేసిన అమెరికా బాప్టిస్టు ప్రొఫెసర్ డా॥ లిఫ్‌సె గారు సూక్ష్మంగా మనకు అందిస్తున్నారు.**

### I. భౌతికమైన వాస్తవాలు

1. తొలగించబడిన రాయి
2. ఖాళీ సమాధి
3. ప్రేత వస్త్రాలు

### II. క్రీస్తు యొక్క శారీరకమైన ప్రత్యక్షతలు

### III. చారిత్రక ఫలితాలు

#### 1. ఆయన శిష్యుల తక్షణ రూపాంతరీకరణ

మూడున్నర సంవత్సరాల పాటు అపొస్తలలు యేసుప్రభువుతోనే గడిపారు. ఆయన అధికారయుతమైన బోధలను వారు విన్నారు. ఆయన జరిగించిన అద్భుతాలను, సూచక క్రియలను కళ్లారా చూశారు. రోగులను స్వస్థపరచడం, చనిపోయినవారిని సజీవులుగా లేపడం, నీళ్లమీద నడవడం, చెలరేగిన గాలి తుఫానును కేవలం మూడు మాటలతోనే గద్దించి నిమ్మళపరచడం, దయ్యాలను వెళ్లగొట్టడం, 5 రొట్టెలు, 2 చేపలనే ఆశ్చర్యకరంగా విస్తరింపచేసి 5000 మంది పురుషులకు యింకా అనేకమంది స్త్రీలకు, పిల్లలకు ఆహారాన్ని సమృద్ధిగా యివ్వడం లాంటి అనేకమైన అద్భుతాలను వారు కళ్లారా చూశారు. రూపాంతర కొండమీద ఆయన రూపాంతరం పొందిన దివ్యమైన దృశ్యాన్ని చూసి ఆ సందర్భంలో 'ఈయన నా ప్రియమైన కుమారుడని' సాక్షాత్ దేవుడే పలికిన పలుకులను కూడా వారు విన్నారు (మత్త 17:1-5).

పాతనిబంధన ప్రవచనాలన్ని నెరవేర్చి, దేవుని రాజ్యాన్ని తెస్తాడని ఎంతోకాలంగా వాగ్దానం చేయబడిన మెస్సీయా ఎవరో కాదు ఆయనే అని కూడా వారు నమ్మారు. అయితే వారి బోధకుడైన నాయకుడు కొరడాలతో తీవ్రంగా కొట్టబడి సిలువమరణానికి అప్పగించబడడం చూసిన అపొస్తలలు మిక్కిలి భీతిచెంది ఆయనను విడిచి చెల్లాచెదురై పారిపోయారు.

**"అందరూ ఆయనను విడిచిపెట్టి పారిపోయారు"** (మార్కు 14:50). వారి కలలన్నీ కరిగిపోయాయి. వారి ఆశలు, నిరీక్షణలన్నీ నీరుగారి పోయాయి. వారెంతో అయోమయావస్థలో నిరాశ, నిస్పృహల్లో కూరుకొని పోయారు. మరి మరణమనేది సహజంగానే అంతటి ప్రభావాన్ని చూపే తుది అంశంగా వుంటోంది గదా!

ఖాళీ సమాధిని చూసినటువంటి స్త్రీలు మొట్టమొదట శిష్యులకా సమాచారాన్ని అందించినప్పుడు అపొస్తలులు ఆ స్త్రీల మాటలను వెర్రి మొర్రి మాటలుగా, కట్టుకథలుగా కొట్టి పడేశారు (లూకా 24:11).

యూదా మత అధికారుల బారి నుండి తప్పించుకోడానికి రహస్యంగా తలుపులు వేసుకొని ఎక్కడో వణకుతూ కూడుకుంటున్నటువంటి ఆ అపొస్తలులే (యోహాను 20:19). 40 రోజులలోనే బహు ధైర్యసాహసాలతో యేసుక్రీస్తు పునరుత్థానాన్ని గూర్చి బహు బలంగా, బహిరంగంగా బోధిస్తూ 'సమాధానాధిపతిని మీరే చంపారని' మత నాయకులతో నిక్కచ్చిగా మాట్లాడేవారిగా మారిపోయారు (అపొ.కార్య 3:15).

యేసు నామాన్ని బట్టి అవమానించబడడానికి, శ్రమ పడడానికి, ఖైదుచేయబడడానికి, కొట్టబడ్డానికి సైతం తాము యోగ్యులమని, అదొక ఆధిక్యతగా వారు భావించుకొన్నారు. ఇటువంటి తీవ్రమైన. తక్షణమార్పు వారిలో కలగడానికి మూలకారణం, సిలువేయబడి, పాతిపెట్టబడిన తమ ప్రభువు మృతులలో నుండి సజీవుడుగా లేచాడని, యిక నిరంతరం సజీవుడుగానే వుంటాడని వారు పూర్తిగా నిర్ధారించుకొని, ఎరిగి, వారి మనస్సులలో హొప్పించబడడమే.

#### 2. అపొస్తలుల ప్రధాన బోధనాంశం

అపొస్తులులుగా వుండడానికి ముఖ్యమైన ఒక అర్హత ఏమిటంటే పునరుత్థానుడైన యేసు ప్రభువును భౌతికంగా ప్రత్యక్షంగా చూసినవారై వుండడమే (అపొ.కార్య. 1:21-22; I కొరింథి 9:1).

అపొస్తలులు యేసు ప్రభువు మృతులలో నుండి సజీవునిగా పునరుత్థానుడై లేచాడని ప్రకటించడం మతనాయకులకు ఎంతో కలవరాన్ని కలిగించింది. శృంగారమనే దేవాలయ గుమ్మం దగ్గర కుంటివాన్ని ఏ శక్తితో మీరు స్వస్థపరచారని మతనాయకులు అపొస్తలులను అడిగినప్పుడు (అపొ.కార్య. 4:7).

**"... మీరు సిలువవేసి చంపిన నజరేయుడైన యేసుక్రీస్తును దేవుడు మృతులలో నుండి సజీవునిగా లేపాడు. ఆ నజరేయుడైన యేసుక్రీస్తు నామమే మీరు చూచి ఎరిగియున్న వీనిని స్వస్థపరచిందని"** వారు సమాధాన మిచ్చారు (అపో.కార్య. 4:10).

అపొస్తలులు బెదరింపబడినా, కొట్టబడినా యేసు నామమును ప్రకటించకూడదు ఆయన నామమును గూర్చి బోధింపకూడదని కఠినంగా ఆజ్ఞాపింపబడినా వారు తమ పరిచర్యను ఎంతమాత్రం ఆపలేదు. ఎంతమాత్రం భయపడలేదు. ఇంకా గొప్ప శక్తితో వారు ప్రభువైన యేసుక్రీస్తు పునరుత్థానాన్ని గూర్చి సాక్ష్యమిచ్చారని బైబిల్లో వ్రాయబడింది (అపో.కార్య. 4:33).

పెంతెకోస్తు దినాన పేతురు భక్తుడు చేసిన తొలిప్రసంగం పూర్తిగా క్రీస్తు పునరుత్థానమే పునాదిగా కొనసాగి క్రీస్తు పునరుత్థానం ఎలా పాత నిబంధన లేఖనాలను నెరవేర్చిందో వివరించింది.

అపొస్తలులు బోధించిన ప్రతిసారి క్రీస్తు పునరుత్థానాన్ని గూర్చి సాక్ష్యమిచ్చారు. పౌలు న్యాయ విచారణ ఎదుర్కొన్న ప్రతి సందర్భంలో, సన్హెద్రీము సభముందు, రోమా గవర్నర్ ఫెలిక్స్, ఫెస్టస్, అగ్రిప్పరాజు ముందు సైతం యేసుప్రభువు పునరుత్థానాన్ని గూర్చి సాక్ష్యమిస్తూ వచ్చాడు. తాను సజీవుడు, పునరుత్థానుడైన యేసుప్రభుని చూసినట్లు పటిష్టమైన సాక్ష్యాన్ని ఆయన నిరంతరం యిస్తూ వచ్చాడు.

క్రీస్తును తృణీకరించి, తిరస్కరించిన క్రీస్తు విరోధుల ప్రతిస్పందన కూడ ఈ సందర్భంలో గుర్తించదగింది. యేసుక్రీస్తును సిలువవేయడానికి ప్రేరేపించి ఆయన సమాధిని గట్టిగా భద్రపరచి ముద్రవేయించిన యూదామత అధికారులు కూడ క్రీస్తు మృతులలో నుండి లేచి పునరుత్థానుడయ్యాడనే భోదలను విన్నప్పుడు దాన్ని వారు కొట్టి వేయలేక పోయారు. క్రీస్తు సిలువ వేయబడడానికి కారకులైన ఆ మత నాయకులే యేసుప్రభువు సమాధి వద్ద కాపలావున్న రోమా సైనికుల నుండి మొట్టమొదటిగా ఆయన పునరుత్థానాన్ని గూర్చి విన్నారు. ఆ సైనికులకు లంచమిచ్చి క్రీస్తు పునరుత్థానాన్ని గూర్చి అబద్ధమాడేలా వారిని పురికొల్పారు (మత్తయి 28:11-15).

అంతేకాని క్రీస్తు పునరుత్థాన సత్యం వాస్తవం కాదని ఎంతమాత్రం నిరూపించలేకపోయారు. దానికి బదులు ఆ మత నాయకులు క్రీస్తు పునరుత్థాన సాక్షులను వేధించి వారిని శ్రమలకు గురిచేశారు. వారలా చేయడమే ఆ పునరుత్థాన సాక్ష్యాలిచ్చిన వారి సాక్ష్యం సత్యమని ఋజువు చేసింది.

**3. ఆది సంఘము ఏర్పడి కొనసాగుట**

అంతకు ముందు క్రైస్తవ సంఘం ఏర్పడకపోవటానికి అనేక హేతుబద్ధమైన కారణాలే వున్నాయ్. అంతకు ముందున్న మూల సమాజము లేక సంఘములో కేవలము దేవుడొక్కడే అని నమ్మిన యూదులే అత్యధికంగా వున్నారు (ద్వితి 6:4). అయితే వారే యేసుప్రభువు ఈలోకానికి కన్యక గర్భము ద్వారా నరావతారిగా వుద్భవించిన సాక్ష్యాత్ సృష్టికర్తయైన నిత్యుడగు దేవుడని వారు నమ్మారు.

ఈ యూద విశ్వాసులే యేసు ప్రభుని ప్రార్థించారు (అపో.కార్య. 7:59). యేసునామంలో బాప్తీస్మం పొందుకున్నారు (అపో.కార్య. 2:38). ఆయన దేవుని కుడిపార్శ్వమున పరలోకంలో ఆసీనుడైయున్నాడని ప్రకటించారు. ఆయనే ప్రభువని, క్రీస్తని ఒప్పుకొని ఆయనను ఆరాధించారు. ముందైతే 'యేసు ప్రభువు తాను దేవుని కుమారుడనని' చెప్పుకున్నందుకే ఆయన దేవదూషణ చేసినట్లు యూదుల ప్రధాన యాజకుడు ఆయనపై జరిగిన విచారణలో ఆయనపై నేరారోపణ చేశాడు (మత్తయి 26:63-65).

రెండవదిగా ఈ యూద విశ్వాసులే ఆది క్రైస్తవ సంఘానికి కేంద్రస్థానంగా ప్రభువునందలి వారి విశ్వాసాన్ని బట్టి వారు బహుగా శ్రమనొంది, కొట్టబడి, భయపెట్టబడి, వెలివేయబడి, ఖైదుచేయబడి, హతసాక్షులుగా కూడ ప్రాణాలు కోల్పోయారు. కాని వారెంతమాత్రం క్రీస్తునందలి తమ విశ్వాసాన్ని వదలుకోలేదు.

క్రీస్తు పునరుత్థాన వాస్తవికతే ఒకప్పుడు పిరికివారుగా వుండిన వారిలో యిప్పుడు అంతటి మహత్తరమైన మార్పును కలుగజేసింది.

**4. యూదు యాజకుల మార్పు**

అసలు క్రైస్తవ్యంలోనికి మార్చబడటానికి ఎంతమాత్రం వీలు లేనటువంటిగుంపు యూద యాజకుల గుంపు. ఎందుకంటే వారు మొదటి శతాబ్ధ యూదా మత పరిరక్షకులుగా, క్రీస్తుకు ప్రధాన శత్రువులుగా వుండేటటువంటివారు. వారాయన బోధలను వ్యతిరేకించి ప్రతిఘటించారు. ఆయన చేసిన అద్భుతకార్యాలను, వాటి మహత్తును ఎంతమాత్రం గుర్తించలేదు. వాస్తవానికి వారే ఆయన మరణానికి పథకాన్ని రచించినవారు. కాబట్టి అటువంటి వారు క్రైస్తవ్యంలోనికి రాక పోవడం, మార్పు చెందకపోవడం అనేవి బహు సహజమైన అంశాలుగా కనిపిస్తుంది.

కానీ క్రీస్తు పునరుత్థానాన్ని గూర్చినటువంటి తక్షన సాక్ష్యాధారాన్ని వారే కనుగొన్నారు. ఆ సాక్ష్యాధారం ఎంతమాత్రం ఎదురాడలేని, ప్రతిఘటించలేని, బలీయమైందిగా వుండడాన్ని బట్టి **అనేకమంది యాజకులు క్రీస్తునందలి విశ్వాసానికి విధేయులైనట్లు వ్రాయబడింది** (అపో.కార్య. 6:7).

**5. అపొస్తలుడైన పౌలు యొక్క మార్పు**

అపొస్తలుడైన పౌలు జీవితంలో మార్పు గొప్ప నాటకీయమైన ఫక్కీలో జరిగింది. ముందు ఆయన పేరు తార్సువాడైన సౌలు అని పిలువబడేది. అతని దినాలలో అతడు ప్రముఖుడైన పరిసయ్యుడుగా పేరు పొందాడు. క్రీస్తుకు, క్రీస్తు ప్రజలకు, ఆనాటి కాలంలో ప్రబలమైన విరోధులుగా వున్న వ్యక్తులలో అతడు అగ్రగణ్యుడు.

లోకసంబంధమైన విద్యలో అతడు మహోత్కృష్టమైన విద్య సముపార్జించడమే గాక ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యూదామత ప్రవిష్టుడు, బోధకుడునైన గమలియేలు పాదాలవద్ద వేదవిద్యను కూడ అభ్యసించాడు. యేసుప్రభువును అనుసరించేవారు మరణపాత్రులని, ఆ నూతన మతశాఖను పూర్తిగా తుడిచిపెట్టడమే తన జీవితాశయమని కంకణం కట్టుకున్న వ్యక్తి పౌలు. యూదామతంలో అతనికున్న ప్రగాఢమైన విశ్వాసమే యిటువంటి మహోద్ధృతమైన మారణకాండకు అతన్ని పురికొల్పింది.

మొదటి క్రైస్తవ హతసాక్షియైన స్తెఫను హత్యాకాండ కార్యక్రమంలో అతడు నాయకుడుగా వున్నట్లు మనం చూస్తున్నాం (అపొ.కార్య. 7 : 58; 8:1).

క్రీస్తు సంఘాన్ని హింసించే ఆ తొలి భయంకర కార్యక్రమంలో కూడా అతడే నాయకుడుగా వున్నట్లు చూస్తున్నాం (అపొ.కార్య. 8:1; ఫిలిప్పీ 3:6). ఇంకా ప్రభుని శిష్యులను హత్యచేసిన నాయకుడుగా కూడ అతడున్నట్లు చూస్తున్నాం (అపొ.కార్య. 9 : 1–2; 22:4).

అయితే క్రీస్తును వెంబడించేవారిని పట్టి బంధించడానికి, వారిని విచారణ నిమిత్తం యెరూషలేమునకు ఈడ్చి తీసుకొని రావడానికి అధికార పత్రాలను తీసుకొని దమస్కు మార్గంలోబడి అతడు వెళ్తున్నప్పుడు (అపొ.కార్య. 9 : 1–2; 22:5), పునరుత్థానుడై సజీవునిగా మృతులలో నుండి లేచిన మహిమాన్వితుడైన యేసుప్రభువు అతనికి కన్పించి, అతనితో మాట్లాడి, సౌలు హింసిస్తున్నటువంటి నజరేయుడైన యేసును తానే అని స్పష్టంగా తన్నుతాను బయల్పరచుకున్నాడు (అపొ.కార్య. 9 : 3–5; 22:6–8).

సజీవునిగా లేచి మహిమాన్వితుడై యేసు సౌలుకు కనిపించి అతని సంధించినప్పుడు ఆ ప్రభుని తేజోమహిమకు తట్టుకోలేక సౌలు శరీరికంగా గ్రుడ్డివాడైపోయాడు. అందుకే అతని చేయిపట్టి యితరులతన్ని దమస్కులోనికి నడిపించాల్సి వచ్చింది. క్రీస్తుచేత నిర్దేశింపబడి అననీయ అనే ఒక శిష్యుడు సౌలు దగ్గరికి వచ్చి అతని నిమిత్తం ప్రార్థించినప్పుడు అతడు తిరిగి తన దృష్టిని పొందగలిగాడు.

అప్పుడతడు – **"మన పితరుల దేవుడు తన చిత్తమును తెలిసి కొనుటకును, ఆ నీతిమంతుని చూచుటకును, ఆయన నోటిమాట వినుటకును నిన్ను నియమించి యున్నాడు. నీవు కన్నవాటిని గూర్చియు, విన్నవాటిని గూర్చియు సకల మనుష్యుల యెదుట ఆయనకు సాక్షివై యుందువు"** (అపొ.కార్య. 22 : 14–15).

**"వెంటనే సమాజ మందిరములలో – యేసే దేవుని కుమారుడని ఆయనను గూర్చి పౌలు ప్రకటించుచు వచ్చెను"** (అపొ.కార్య. 9 : 20).

"అతడు యెరూషలేములోనికి వచ్చి శిష్యులతో కలిసికొనుటకు యత్నము చేసెనుగాని అతడు శిష్యుడని నమ్మక అందరును అతనికి భయపడిరి. అయితే బర్నబా అతనిని దగ్గరతీసి అపొస్తలుల యొద్దకు తోడుకొని వచ్చి – అతడు త్రోవలో ప్రభువును చూచెననియు, ప్రభువు అతనితో మాటలాడెననియు, అతడు దమస్కులో యేసు నామమును బట్టి ధైర్యముగా బోధించెననియు, వారికి వివరముగా తెలియపరచెను" (అపొ.కార్య. 9 : 26–27).

యేసుప్రభువుకు ప్రబలమైన ప్రధాన విరోధిగా పేరుపొందిన సౌలు విప్లవాత్మకమైన రీతిలో పూర్తిగా మారిపోయి యేసుప్రభుని గూర్చి బోధించే బోధకునిగా రూపొందిన కారణాన్ని సహేతుకంగా ఎలా వివరించగలం? పౌలులో జరిగిన మహాద్భుతమైన ఈ తక్షణమార్పు అతని వైఖరిలో, బోధలో అతని ఆధ్యాత్మిక సిద్ధాంతాలలో సైతం కలిగిన మార్పుకు మూలకారణమేది? యేసుక్రీస్తు కొరకు ఎన్ని శ్రమలనైన సంతోషంగా అనుభవించడానికి ప్రాణాలను సైతం ధారవోయడానికి హృదయపూర్వకంగా ముందుకొచ్చిన, అతని సిద్ధపాటు దేనివలన కలిగింది? ఈ మార్పులన్నిటికి మూలకారణం, యేసుక్రీస్తు మృతులలో నుండి సజీవునిగా లేవడమే అని నిస్సందేహంగా చెప్పొచ్చు. యేసుక్రీస్తు పునరుత్థానమే పౌలు బోధనల మూలాంశం. అతని బోధలు, ఉపదేశాలన్నిటిని ఈ అంశమే ప్రభావితంచేసింది. ప్రస్తుతం, రానున్న, ప్రపంచ జీవనానికి సహాయకరంగా పౌలు భక్తుడు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 15వఅధ్యాయంలో క్రీస్తు పునరుత్థానాన్ని గురించి బహు విపులీకరించి ఉపదేశించాడు.

## 6. పరిశుద్ధాత్ముని ఆగమనం

క్రీస్తు పునరుత్థాన ఫలితాలలో ముఖ్యమైంది పెంతెకోస్తు దినాన పరిశుద్ధాత్ముడు పైనుండి కుమ్మరించబడడం. సృష్టి నిర్మాణంలో, అనైతికతను, దుష్టత్వాన్ని నిరోధించడంలో పరిశుద్ధాత్మ దేవుడెప్పుడూ, బలంగా తన కార్యాన్ని జరిగిస్తూనే వస్తున్నాడు (ఆది 6:3). కొన్ని ప్రత్యేకమైనటువంటి కార్యాలు సాధించే నిమిత్తం కొందరు ప్రవక్తల మీదికి, రాజుల మీదికి పరిశుద్ధాత్ముడు దిగివచ్చినప్పటికి మనుష్యులందరి మీదికి ఆయన పంపబడలేదు.

కాని పాతనిబంధన ప్రవక్తయైన యోవేలు పరిశుద్ధాత్ముని ఆగమనాన్ని గూర్చి ముందుగానే ప్రవచించాడు. పెంతెకోస్తు దినాన జరిగిన ఆ ఆశ్చర్యకరమైన సంఘటనలు యోవేలు ప్రవక్త ప్రవచన నెరవేర్పులేనని పేతురు భక్తుడు వివరించాడు (యోవేలు 2:28–32; అపొ.కార్య. 2:16–24) బాప్తీస్మమిచ్చు యోహాను కూడా యేసుప్రభువే పరిశుద్ధాత్ముని అనుగ్రహిస్తాడని ప్రవచించాడు (మత్త 3:11; మార్కు 1:8).

తన యందు విశ్వాసముంచిన వారందరికి తాను పరిశుద్ధాత్ముని అనుగ్రహిస్తానని యేసుప్రభువే ప్రవచించి పలికాడు (యోహాను 7:37–39).

ప్రభువు తన పునరుత్థానం తర్వాత అపొస్తలులతో "కొద్ది దినాలలోనే మీరు పరిశుద్ధాత్మని పొందుకుంటారని" (అపొ.కార్య. 1:45) సెలవిచ్చాడు.

ఆ రీతిగా పరిశుద్ధాత్మని ఆగమనము లేక కుమ్మరింపు తర్వాత విశ్వాసుల జీవితంలో వారి ద్వారా ఆయన జరిపించిన గొప్ప కార్యాల పరంపర యేసుక్రీస్తు పునరుత్థానానికి ప్రాముఖ్యమైన సాక్ష్యాధారంగా వుంటోంది.

**7. మిక్కిలి వేగంగా క్రైస్తవ్యం విస్తరించడం**

పెంతెకోస్తు దినాన పేతురు చేసిన తొలి ప్రసంగం, పరిశుద్ధాత్ముని ఆగమనాన్ని గూర్చి తద్వారా జరిగిన ఆశ్చర్యకార్యాలను గూర్చి ముందుగానే లేఖనాల్లో ఏ రీతిగా చెప్పబడ్డాయో యిచ్చిన వివరణ కూడ యేసుక్రీస్తు పునరుత్థానాన్ని ఋజువుచేసేదిగా వుంటోంది (అపొ.కార్య. 22:39).

అతని తొలి ప్రసంగమే మూడు వేల మందిని రక్షణలోనికి నడిపింది (అపొ.కార్య. 2:41). ఆపైన కొద్దిరోజులలోనే 5వేల మంది విశ్వాసులయ్యారు. తర్వాత అనుదినం సంఘములోనికి ప్రజలు విశ్వాసులై చేర్చబడుతూ వచ్చారు (అపొ.కార్య. 2:47; 4:4). యేసు "సిలువ వేయబడాలి! సిలువ వేయబడాలి!" (లూకా 23:21) అని కొద్ది వారాల క్రితమే ప్రజలు కేకలు వేసిన ఆ యెరూషలేము నగరంలోనే ఈ గొప్ప క్రైస్తవ్య ఎదుగుదల కనిపించింది. ఆపైన 30 సంవత్సరాలలోనే, ఆనాడు తెలియబడిన ప్రపంచమంతా సువార్త చాటించబడింది. సర్వమానవాళి నిమిత్తం దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా జరిగించిన ఈ రక్షణ కార్యాన్ని గూర్చిన శుభసందేశం ఆనాటి ప్రపంచ నలుమూలలా వినిపించబడింది. (రోమా 1:8; కొలస్సీ 1:6, 23). ప్రతి జాతి నుండి, ప్రతి జనాంగం నుండి లక్షలాదిమంది ప్రజలు క్రైస్తవ విశ్వాసానికి విధేయలయ్యారు (రోమా 1:5; 16:25).

క్రైస్తవ్యం యిలా వేగవంతంగా వృద్ధిచెందడానికి ప్రబలమైన కారణం క్రీస్తు పునరుత్థానం మరియు పరిశుద్ధాత్ముని ఆగమనమే, పరిశుద్ధాత్మశక్తి ద్వారా, ప్రతి విశ్వాసి జీవితంలో క్రీస్తు సన్నిధిని గూర్చిన వ్యక్తిగత ఎదుగుదల కలిగి వుండడాన్ని బట్టి, శ్రమలలో, హింసలలో విశ్వాసులను జయశాలురుగా, గొప్ప ఉపద్రవాలలో సహితం ఆయనయందు ఆత్మస్థైర్యం గలవారిగా వారిని చేసింది. క్రీస్తును గూర్చిన వారి వొప్పుకోలులో వారిని సదా కొనసాగే వారిగా చేస్తోంది.

క్రైస్తవులు, సజీవుడై లేచిన రక్షకుని సేవించేవారుగా వున్నారు. సంఘాన్ని నాశనం చేయాలని ప్రయత్నించే శక్తులన్నిటిని సమర్ధవంతంగా సంఘం ఎదుర్కొని విశ్వాస జీవనంలో ధృఢంగా నిలిచి కొనసాగుతూ క్రమ క్రమంగా నేటికి వృద్ధి పొందుతూ వుండడానికి మూల కారణం పునరుత్థానుడైన యేసుక్రీస్తు మాత్రమే!

**"నేను నా సంఘాన్ని స్థాపిస్తాను** (భవిష్యత్‌కాల పదం) **మరియు పాతాళలోక ద్వారాలు దాని యెదుట నిలువనేరవని"** యేసుప్రభువు వారు ముందే సెలవిచ్చారు (మత్తయి 16:18). క్రైస్తవ సంఘం నేటికి నిలిచియుండి క్రమంగా ఎదుగుతూనే వుంది. ప్రపంచంలో ఎంతమంది క్రైస్తవ సంఘాన్ని నాశనం చేయాలని ప్రయత్నించినా క్రైస్తవ సంఘం సమసిపోలేదు. అంతరించిపోలేదు. దాని అభివృద్ధి కొనసాగుతూనే వుంది. దానికి కారణం మృతులలో నుండి సజీవుడై లేచి సదాకాలం సజీవునిగా జీవిస్తున్న నిత్యుడైన ప్రభువైన యేసు తన సంఘాన్ని కద్దూ వుండడమే.

క్రీస్తు ప్రభువు మృతులలో నుండి శరీరకంగా లేచాడనే దానికున్న శారీరక ఆధారాలన్నీ కూలంకషంగా ఈ సంక్షిప్త వివరణలో యివ్వలేకపోయినప్పటికిని, క్రీస్తు పునరుత్థానమనేది నిజంగా జరిగిన, నిర్వివాదమైన ప్రతిఘటించలేని, చారిత్రక వాస్తవము, సత్యమని మాత్రం విస్పష్టంగా ప్రకటించగలిగాం.

ఈ సత్యాన్ని వాస్తవం కాదని ఎవ్వరు కూడా **ఋజువుచేయలేరు.** ఎంతమాత్రం సత్యాన్వేషణ చేయకుండానే అదేపనిగా కుబుద్ధితో, వితండవాదం చేస్తూ వాదించే సత్యవిరోధులకు, విమర్శకులు మాత్రమే ఈ సత్యాన్ని **ఒప్పుకోరు.**

---

# జాతీయ, అంతర్జాతీయ వార్తలు

- ★ ఫోర్బ్స్ జాబితాలో ప్రపంచంలోని అత్యధిక సంపన్నులలోని మొదటి స్థానాన్ని మెక్సికో టెలికాం దిగ్గజం కార్లోస్ సాధించాడు. అమెరికాకు చెందిన బిల్‌గేట్స్ రెండవ స్థానంలో నిలిచాడు. మూడవస్థానం కూడా అమెరికాకు చెందిన వారన్ బఫెట్‌కు లభ్యమైంది. మన దేశానికి చెందిన ముకేశ్ అంబాని నాల్గవ స్థానంలో నిలిచాడు. ఐదవస్థానం ఇండియాకు చెందిన లక్ష్మీమిట్టల్ పొందగలిగాడు.
- ★ త్వరలో మహిళా రిజర్వేషన్‌బిల్ పార్లమెంట్‌లో పాసై చట్టంగా రూపొందించబడే అవకాశాలు కన్పిస్తున్నాయ్.
- ★ నేటి నుంచి ఆంధ్రాలో విద్యుత్‌కోత ప్రారంభమవుతోంది.



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

# శక్తిచేతకాదు బలము చేతకాదు

*"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." - జెకర్యా 4:7.*

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

## కెనడాదేశయాత్ర IV

కెనడా దేశంలో యిర్మియా అనే వృద్ధుడైన మత యాజకుడు నన్ను కలుసుకున్నాడు అతడు యేసుక్రీస్తును నమ్మిన యూదు యాజకుడు. ఆయనకు ఏమన్పించిందో ఏమో కాని నన్ను కూర్చుండబెట్టి, నా పాదాలు నీళ్లతో కడిగి నన్నభిషేకించి ప్రార్థించాడు. దేవుడు నిన్ను బహుగా ఆశీర్వదించి బలంగా వాడుకొనును గాక అని దీవించాడు. అయితే నీవు ప్రతిరోజూ యెరూషలేమునుగూర్చి, ఇశ్రాయేలు జనాంగాన్ని గూర్చి ప్రార్థించాలని చెప్పాడు.... కీర్తన 122:6,7. తన ఇంటికి నన్ను ఆహ్వానించి ఘనంగా ఆతిథ్యమిచ్చాడు. క్రీస్తును నమ్మిన యూదుల మత సమాజంలోనికి నన్నాహ్వానించి భోదించడానికి అవకాశమిచ్చాడు. నా సభల్లో అనేకులు నన్నెంతో ప్రేమించారు.

అయితే కెనడాలో నన్నెక్కువ ప్రేమించి నన్ను ఘనపరచిన పాస్టర్‌గారికి ఒక్క కొడుకు, కూతురు వున్నారు. ఆ కుమారుడు సంగీతంలో దిట్ట. కుమార్తె మంచి గాయని యూనివర్సిటి చదువులు చదువుతోంది. దురదృష్టవశాత్తు ఒక అన్యునితో ఆమె వివాహం కాకుండానే కుమారుని కన్నది. అందుకని ఒక విధంగా కొందరు వారిని ఘనపరచేవారు కారు. దేశంలో వున్న, విదేశంలో వున్నా సాతానుశక్తులు మనలను శోధిస్తూనే వుంటాయ్. విప్పి చెప్పుకోలేని చీకటి కోణాలెన్నెన్నో. ఎవ్వరు కూడా మనం పరిపూర్ణ పరిశుద్ధులమని చెప్పుకోలేము కీర్తన 130:3,4. అయితే నేను పడిపోయాను గదా! అందరు తృణీకరిస్తున్నారు నన్ను. ఇక నాకు ప్రభునితో సంబంధములేదు అని తలపోయడం కూడా మంచిదికాదు.

**"నీతిమంతుడు ఏడుమార్లు పడినను తిరిగి లేచును ఆపత్కాలమునందు భక్తిహీనులు కూలుదురు"** (సామె 24:16).

కాబట్టి పడిపోయినా సరే వెంటనే తిరిగిలేచి ప్రభుని పాదాలను ఆశ్రయించాలి. పడినవాడు తిరిగి లేవకుండునా అని దేవుని వాక్యం మనలను ప్రశ్నిస్తోంది. అని సంఘంలో భోదించేవాణ్ణి. ఆమెకు పుట్టిన కొడుక్కు తీవ్రమైన గుండెజబ్బు నేను చేసిన పాపానికి దేవుడు శిక్ష విధించాడేమో! అని తలపోయవద్దు. వ్యభిచారాన్ని హత్యను జరిగించిన దావీదురాజు దేవుని ఈ రీతిగా ప్రార్థించాడు. **"నీ పరిశుద్ధాత్మను నా యొద్ద నుండి తీసివేయకుము...."** (కీర్తన 51:11-13). అంటే దావీదుకుండే విశ్వాసము బహుగొప్పది. దేనియందు విశ్వాసముంచుచున్నాడు? ఆయన కృపలో. పాపములను క్షమించుటకు ఆయనకున్న అధికారములో. విశ్వాసిపట్ల ప్రభునికుండే అపారమైన కనికరాన్నిబట్టి. ఇప్పుడైనా సరే ప్రభువా! నీ రక్షణానందము నాకిచ్చి నీ పరిశుద్ధాత్మను నా దగ్గర నుండి తీసివేయనట్లైతే నేను భోదిస్తే పాపులు రక్షించబడ్తారు అంటున్నాడు. ఎంతగొప్ప విశ్వాసం! అక్కడ నాకు చాలా మంది మిత్రులయ్యారు. ఒక వ్యక్తి నన్ను తనతో వుండమని ఆహ్వానించాడు. అతనికి depression. భార్యకు వేరుగా జీవిస్తున్నాడు. వారు ప్రతివారం కలుసుకునే వారు. నా వాక్యం విన్న తర్వాత అతడు నన్నారీతిగా ఆహ్వానించాడు. సాధారణంగా అతడు ఎవ్వరితో కూడా మాట్లాడడట. అతనిది చాలా పెద్ద గృహం. అన్నట్లు మరచిపోయాను. నేను చెప్పిన పాస్టరుగారి కుమార్తె కుమారుని దేవుడు ఆశ్చర్యకరంగా ముట్టి స్వస్థపరచాడు. ఆమె విరోధి కబంధ హస్తాలలో నుండి కూడ విడిపించబడింది. నన్నాహ్వానించిన వ్యక్తి గృహంలో చాలా పెద్ద పెద్ద గదులుండేవి.

ఆయన లైబ్రరీలో వేలాది పుస్తకాలుండేవి. పెద్ద పెద్ద రెఫ్రిజిరేటర్లలో సకల విధాలైన ఆహార పదార్థాలుండేవి. ఆయన కిష్టమొచ్చినప్పుడు ఆయన భోంచేసే వాడు ఇంకొక నరమానవుడు ఆ ఇంట్లో జీవిస్తున్నాడన్న విషయమే తెలిసేదికాదు. ఎప్పుడు నిశ్శబ్దం రాజ్యమేలేది. కానీ ప్రతిదినం నాకేం కావాలో అన్ని అడిగి తెలుసుకునేవాడు. నేను ఏదో Egg curry, Tomato Curry చేసుకొని తినేవాన్ని.

ఒకరోజు సాయంత్రం అకస్మాత్తుగా అక్కడ బైబిల్ కాలేజిలో చదువుచున్న గద్దం ప్రశాంతం నన్ను చూడడానికి వచ్చాడు. ప్రశాంతం ప్రస్తుతం అమెరికాలో వున్నాడు. నేను కొన్ని ఆమ్లెట్లు వేసి ప్రశాంతంకు యిచ్చాను. తిని వెళ్లిపోయాడు. అంతే! ఆ దొరగారు యింకో క్రొత్త వ్యక్తి నా ఇంట్లోనికి రావడం నేను సహించలేను. నీవు చాలా పెద్ద తప్పుచేశావ్. నాకు depression అధికమవుతోంది అన్నాడు. వెంటనే ఆ యిల్లు వదలి నేను Roman గారింటికి వచ్చేశాను. అమెరికా, యూరప్ దేశాల్లో మానసిక ఆరోగ్యం పేరట (Pscychiostrists) కొన్ని వేల డాలర్లు ఖర్చు పెడ్తున్నారీజు. మనదేశంలో అయితే కుటుంబాల్లో ఏర్పడే తగవులు కొంతమంది పెద్దలు చెప్పి సరిచేస్తుంటారు.

నీవు Huttarate చూస్తానంటే పంపుతానని చెప్పాడు Roman గారు. సరే వెళ్తానని చెప్పి వెళ్లాను. ఈ Huttarate గ్రూపులన్ని తెగలు తెగలుగా వుంటారు. వారు Germany నుండి వచ్చిన పురాతన తెగల వారని చెప్తారు. బ్యాంకులు, కంప్యూటర్లు మొదలైన ఆధునిక సదుపాయాలను వారు వాడుకోరు. వారు చదివే బైబిల్ కూడా కొంత విభిన్నమైనది. అందరు కలిసి పండిస్తారు. వచ్చిన దిగుబడిలో అందరు కలిసి పంచుకుంటారు. ఒక వేళ అపొస్తలుల కార్యములులలో చెప్పబడిన ఉమ్మడి సమాజంలోనే వీరు జీవిస్తున్నారేమో నన్పించింది. ఇతరులతో కలిసి జాతి వారిగా కల్తీ కాకూడదని వారి అభిప్రాయము. భక్తి విషయంలో అన్ని విషయాల్లో పరిపూర్ణులుగా వుండాలనేది వారి ప్రయాస్త. (సశేషం).

**యువజ్యోతి**

# విశ్వాస విజయం–III

**(పెద్ద కథానిక)** **రచన - సిరి**



ఏదెలాగైతే నేమి స్వప్న శ్రీధర్‌తో కలిసి 'అద్భుతఘడియ' T.V. సందేశాలు చూడడం ప్రారంభించింది. మొదట్లో సువార్తికుని dress ని గూర్చి, యితర కొన్ని విషయాలనుగూర్చి విమర్శిస్తూ వచ్చినా నెమ్మది నెమ్మదిగా సువార్త సత్యాలు గ్రహించడం ప్రారంభించింది.

"ఏదేమైతేనేం బావా! అద్భుతఘడియ T.V. ఛానెల్లో సాక్ష్యాలిచ్చేవారిని చూస్తే నాకు చాలా ఆశ్చర్యమనిపిస్తుంది. మీ దేవుడు కడజాతి వారి దేవుడనే అనుకునేదాన్ని. కాని యేసుప్రభువు వలన మేలుపొంది సాక్ష్యాలిస్తున్న వారిలో సమస్త జాతి మత కులాల వారున్నారిక్కడ. కాబట్టి క్రైస్తవ్యమంటే గౌరవం ఏర్పడుతోంది" అన్నది స్వప్న.

"యేసుక్రీస్తు అందరికి ప్రభువని స్పష్టంగా బైబిల్లో వ్రాయబడింది. ఆయన మానవజాతినంత సృజించిన దేవుడు. అటువంటి దేవుడు కొన్ని కులాలకు మాత్రం ఎందుకు పరిమితుడౌతాడు?" అన్నాడు శ్రీధర్.

"మరట్లయితే యేసుప్రభువు రెండువేల సంవత్సరాల క్రితమే ఈ లోకానికివచ్చాడు గదా? అప్పటినుండేగదా క్రైస్తవమతమేర్పడింది. అంతకు ముందున్న వాళ్ల విషయమేంటి?" అని ప్రశ్నించింది స్వప్న.

"బాగావిను. యేసుప్రభువు ఆఖస్మాత్తుగా రెండువేల సంవత్సరాల క్రితం పుట్టినటువంటి దేవుడుకాదు. ఆయన ఆదినుండి ఈ లోకములో వున్నాడు. ఆయన ద్వారానే ఈలోకములన్ని సృజించబడ్డాయ్. దేవుని స్వరూపములో మనుష్యుడు చేయబడ్డాడు. అయితే ఆత్మ రూపియైన దేవుడు శరీరాకారంలో రెండువేల సంవత్సరాల క్రితం ఈలోకంలో కన్యకు జన్మించాడు. అంటే ఆయనలో జన్మపాపము కూడ లేదని అర్థము. జన్మ, ఖర్మ పాపాలు లేని ఏకైక వ్యక్తి యేసుక్రీస్తు మాత్రమే. ఆయన ఈలోకానికి వచ్చి తన రక్షణ ప్రక్రియను పూర్తి చేసుకొని మరణాన్ని గెల్చి తిరిగి పరలోకరాజ్యానికి వెళ్లిపోయాడు" అన్నాడు శ్రీధర్.

"ఆయనెందుకు వెళ్లిపోవాలి? ఇక్కడేవుండి తన రాజ్యం స్థాపించి వుండవచ్చుగదా!" అని అడిగింది స్వప్న.

**"తన నామమందు విశ్వాసముంచి ప్రజలు రక్షించబడునట్లు సువార్తను ప్రకటించే బాధ్యతను యేసుప్రభువు తన శిష్యులకు అప్పగించి వెళ్లిపోయాడు. ఆయన త్వరలో ఈ లోకానికి తిరిగి రాబోతున్నాడు. నరకానికి పోయే వారి లిస్టు ఇక్కడివ్వబడింది చూడు...."** (ప్రకటన 21:9).

"ఏంటో బావా! నాకంతా అయోమయంగా వుంది. మనలను రక్షించడానికి మనదేశంలో కోటానుకోట్ల మంది దేవుళ్లు వుంటే వారందరిని వదిలేసి ఒక అమెరికా దేవున్ని అనుసరించడం కొద్దిగా ఎబ్బెట్టుగా కన్పిస్తుంది నాకు" అంది.

"ఆయన సర్వలోకానికి అధిపతి. సర్వసృష్టికర్త. ఒక దేశానికి చెందినవాడు కాదు. అస్సలు ఆయన అమెరికా దేవుడని ప్రజలెందుకంటారో నాకర్థంకాదు. బహుశా అమెరికా దేశంవలె సువార్త అభివృద్ధిచేసినవారు యింకెవ్వరు లేరు కాబట్టి ప్రజలారీతిగా తలపోస్తారేమో! యేసుప్రభువు మన ఆసియా ఖండంలోనే జన్మించాడు. నీవు రక్షణ పొందకపోతే నిత్యనరకాగ్నికి గురికావల్సి వుంటుంది. నేను నిన్ను భయపెట్టడం లేదు. వాస్తవమే చెబుతున్నాను. నేను నిన్ను, సార్‌ను మనసారా ప్రేమిస్తున్నాను. కాబట్టి మీరు రక్షించబడాలని మనసారా కోరుతున్నాను" అన్నాడు శ్రీధర్.

"అసలు రక్షణ అంటే ఏంటి బావా?"

"యేసుక్రీస్తు నీ కోసం సిలువలో మరణించి, పాతిపెట్టబడి మూడవదినాన సజీవునిగా లేచాడని ఆ రీతిగా ఆయన చేసిన సిలువయాగం ద్వారానే నీకు రక్షణ కలిగిందని మనస్సులో విశ్వసించి, నోటితో వొప్పుకొనడమే! నమ్మి బాప్తీస్మము పొందినవారు రక్షించబడ్తారని యేసయ్య చెప్తున్నాడు. నీవు కూడా యేసుప్రభువుని నమ్మి బాప్తీస్మం పొందాలనేదే నా ఆశ".

"బాప్తీస్మమంటే ఏమిటి? నీవు హృదయంలో యేసుక్రీస్తును నమ్ముకున్నట్లుగా బహిరంగ సాక్ష్యమే బాప్తీస్మము".

ఈ రీతిగా వారి మధ్య అనేకసార్లు లోతైన ఆత్మీయ సంభాషణలు చోటుచేసుకుంటూ వచ్చేవి. స్వప్నంలో మార్పు రావడం ప్రారంభించింది. ఆమె కూడా ప్రతిరోజు బైబిల్ గ్రంథం చదివి, తిరిగి శ్రీధర్‌కిచ్చేసేది. 'అద్భుతఘడియ' పత్రిక కోసం కనిపెట్టుకొని వుండేది.

"కానీ స్వప్న ఒక్కసారి నీవు All Night Prayer కు రాగలిగినట్లైతే నిజంగా నీ జన్మ ధన్యమవుతుంది. అక్కడ పరలోక రాజ్య అనుభూతిని పొందుతావ్. ఈ నెల All Night Prayer కు వెళ్దాం. సార్‌గారు కూడా ఆరోజు మలేషియాలో వుంటారు" అన్నాడు శ్రీధర్.

"అమ్మో! తెలిస్తే daddy వురుకుంటాడా? ముందు నిన్ను ఇంట్లో నుండి వెళ్లగొడ్తారు. అలా జరగకుండ వుండాలంటే నేను రాకపోవడమే మంచిది. అయినా యింత సులువుగా నన్ను మీ క్రైస్తవుల్లోనికి కలిపేసుకోవాలని చూస్తున్నావ్ భలే తెలివైనవానివి బావా" అని అంది స్వప్న.

"నేను వెళ్లగొట్టినా నేను భయపడను. నీ రక్షణ ముఖ్యం. ..... (కీర్తన 27:10).

స్వప్న ఏ రీతిగా నైనా సరే All Night Prayer కు రావాలని మూడు రాత్రుల ఉపవాసప్రార్థన చేశాడు శ్రీధర్. ఉపవాసప్రార్థనెప్పుడు రెండంచులు వాడిగలిగిన ఖడ్గం వంటిది. శ్రీధర్, స్వప్న ఇద్దరు All Night Prayer కు హాజరయ్యారు. ఎవరైన తనను చూసి గుర్తు పడ్డారేమోనని స్వప్న చున్నీతో ముఖం కప్పుకొనే వుంది. దైవజనుడు చేసిన సందేశం ఆమె గుండెలోతుల్లోనికి


చొచ్చుకొని పోయింది. తనకు తెలియకుండానే తాను యేసుప్రభువుని స్వరక్షకునిగా అంగీకరించింది. నేడే రక్షణదినము. ఇదే అనుకూలసమయం. బాప్తీస్మం పొందేవారు కూడా పొందవచ్చు అనే ప్రకటన మివ్వబడడంతో ఆమె పరుగెత్తికొని వచ్చి శ్రీధర్‌తో నాకు బాప్తీస్మం తీసుకోవాలని వుంది. నాకు బట్టలు లేవే అని అడిగింది. అక్కడ వుండే sisters తో discuss చేస్తే వారు బట్టలు ఏర్పాటు చేశారు. శ్రీధర్ ఒకసారి స్వప్నను హెచ్చరించాడు. స్వప్న బాగా ఆలోచించి బాప్తీస్మం తీసుకొన్న తర్వాత ప్రభువు కొరకు బహిరంగ సాక్షిగా వుండాల్సి వుంటుంది అన్నాడు. అన్ని విషయాలు ఆలోచించాను బావా! ఈ అద్భుత అవకాశాన్ని నేను కోల్పోదలచుకోలేదు. శ్రీధర్‌కు జరుగుచున్న పరిణామాలు చూసి బహు ఆశ్చర్యమైంది. పరిశుద్ధాత్మ నడుపుదల వల్ల ఆ రీతిగా జరుగుతుందని, తన ప్రార్థనలు ఫలించాయని నమ్మాడు. కొందరు అద్భుతాల కొరకు ప్రార్థిస్తారు కాని తోమా వలె వాటినెరవేర్పు కొరకు ఎదురుచూడరు. (సశేషం)



## బైబిల్ టీచర్

అంశం : **దీర్ఘాయుష్షు**

కూర్పు : **డా॥ ఎమ్మెస్ ఎస్వీ శాంతవర్ధన్**



**1. యెహోవా యందు భయభక్తులు కల్గియుండుట దీర్ఘాయుష్షునకు కారణము** భక్తిహీనుల ఆయుష్షుతక్కువై పోవును (సామె 10:27) **2. నా వలన నీకు దీర్ఘాయువు కలుగును.** నీవు జీవించు సంవత్సరములు అధికమగును (సామె 9:11). **3. దుర్లాభమును ద్వేషించువారు** దీర్ఘాయుష్మంతుడగును (సామె28:16). **4. జ్ఞానము కుడిచేతిలో దీర్ఘాయువును** దాని ఎడమ చేతిలో ధనఘనతలు వున్నవి (సామె3:6). **5. దేవుని ఆజ్ఞలు దీర్ఘాయువును, సుఖ జీవనముతో గడుచు సంవత్సరములను** శాంతిని నీకు దయచేయును (సామె 3:2). **6. రాజునకు దీర్ఘాయువు కలుగజేయుదువుగాక** అతని సంవత్సరములు తరతరములు గడుచును గాక ( కీర్తన 61:6). **7. ఆయుష్షు నిమ్మని అతడు నిన్ను వరమడుగగా నీవు దానిని అతనికి అనుగ్రహించి వున్నావు.** సదాకాలము నిలుచు దీర్ఘాయువు నీవతనికి దయచేసియున్నావు. (కీర్తన 21:4).


*COME & SEE WHAT THE LORD IS DOING*

# PENIEL BIBLE SEMINARY
&
# Missionary Training Centre

**Keezhillam, Ernakulam (Dist), Kerala, India - 683 541**

**Phone : 0484-2653070, 2654775 Fax : 0484-2653070 E-Mail : pbskeezhillam@yahoo.com**

**Peniel Bible Seminary is located at Keezhillam near the M.C. Road (Main Canal Busstop) between Muvattupuzha and Perumbavoor**

**OFFERING THE FOLLOWING COURSES FOR MEN & WOMEN :**

| | | | |
|---|---|---|---|
| M.Div. | 3 Year | English | B.A./B.Sc./B.Com/Equivalent |
| M.Div. | 2 Year | English | B.Th. / Equivalent |
| B.Th. | 3 Year | English | P.D.C./P.U.C/+2Pass/Equivalent |
| Dip.Th. | 2 Year | Mal/ English | S.S.L.C. Pass / Equivalent |
| Certificate | 1 Year | Malayalam | |

**M.Th. (Two Year Peniel Programme in the branches of Theology & Christian Ministry)**

Candidate should have a B.D. or M.Div. degree with minimum second class (B) with ministry experience and pass the Entrance examination and personal interview conducted by the Seminary.

**PRACTICAL CHRISTIAN SERVICE IS A PART OF ALL PROGRAMMES**

Invites applications from born-again young men and women who have a call desire for missionary service. **Classes begin in May 2010.** Family accommodation provided to husband and wife to live together and study.

***Write for Prospectus and Application from to 'The office of Admissions" wiith M.O. for Rs. 50/-***

"Preparing God's People at Peniel for Proclaiming God's Promises"

**M.Div., B.Th. & Dip. Th. PROGRAMMES ARE ACCREDITED BY ASIA THEOLOGICAL ASSOCIATION (ATA)**

Pastor Raju (Yohan) - Former Graduate - GUNTUR Cell : 9032040048

## అద్భుతమైన స్వస్థతలు



## పరిశుద్ధాత్మ ప్రభంజనం



## మణిపూర్ విజయవీరుల శాలువతో దైవజనునికి సన్మానం





**తాజా వార్త!**

**ఆశ్చర్యకరుడైన యేసుప్రభుని పునరుత్థాన బలం!**

# దైవజనునికి స్వస్థత

యేసుప్రభువు వారు డా॥ శాంతవర్ధన్ గారిని సంపూర్ణంగా స్వస్థపరచి మార్చి 1 తేదిన గుంటూరుకు తీసుకొని వస్తున్నారు. వారి రెండు కిడ్నీలు తిరిగి పని చేస్తున్నాయి. వైద్యులే ఆశ్చర్యపోతున్నారు. సమస్త ఘనతా మహిమ ప్రభావములు ప్రభునికే చెందునుగాక! దైవజనుల కోసం ప్రార్థించిన వేలాదిమందికి మా హృదయపూర్వక వందనాలు.

- Good New Messengers

అత్యవసర ప్రార్థనా సహాయమునకు ఫోన్లు : **0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| ప్రతి సోమవారం | ప్రతి మంగళవారం | ప్రతి శుక్రవారం | ప్రతి శనివారం రాత్రి |
|---|---|---|---|
| ఉదయం గం. 6-30 ని.ల కు శుభవార్త T.V. ఛానెల్లో | ఉదయం గం. 6-30 ని.ల కు ఆరాధన T.V. ఛానెల్లో | రాత్రి 8 గంటల నుండి 8.30 ని.ల వరకు రక్షణ T.V. ఛానెల్ | 7.30 గం. నుండి 8 గం. వరకు T.V. ఛానెల్లో |

To

Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004, A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.